RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

గురువారం 15 సెప్టెంబర్, 2022



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 2 పేజీలు - 8

సంచిక (Issue) : 142 వెల - రూ 5 : 00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



జమ్ము కాశ్మీర్‌లో ఘోరప్రమాదం 5లో



తెలంగాణ ప్రాభవం చాటేలా వజ్రోత్సవాలు 5లో

## ఉద్యమకారుల చిత్రాలతో ఫొటో ఎగ్జిబిషన్

**తెలంగాణ చరిత్ర నేటి తరానికి తెలియాలి - పరేడ్ గ్రౌండ్స్‌లో ఫొటో ఎగ్జిబిషన్ ప్రారంభించిన గవర్నర్**



**హైదరాబాద్,సెప్టెంబర్14(ప్రజామంటలు):** సెప్టెంబర్ 17పై తెలంగాణ చరిత్ర నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఉందని గవర్నర్ తమిళిసై అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ బుధవారం హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఎగ్జిబిషన్ ప్రారంభించారు. గ్రౌండ్‌లో నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన ఉద్యమకారుల ఫొటోలతో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళిసై మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17ను విమోచన దినోత్సవంగానే జరుపుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రజలపై జరిగిన వేధింపులను మర్చిపోలేమని అన్నారు. నాడు తెలంగాణ కోసం త్యాగాలు చేసిన వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ప్రజలపై జరిగిన అకృత్యాలు, అఘాయిత్యాలను మర్చిపోలేమని ఆమె చెప్పారు. నిజాం పాలనలో పరకాలలో 35 మందిని కాల్చి చంపిన - మిగతా 2లో

## గోవాలో కాంగ్రెస్‌కు షాక్

**భారత్ జోడో యాత్ర వేళ కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ**

**బిజెపిలో చేరిన 8మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు**



**పనాజి,సెప్టెంబర్14(ప్రజామంటలు):** గోవాలో కాంగ్రెస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేస్తున్న తరుణంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు బిజెపిలో చేరడం గమనార్హం.ఆ పార్టీకి చెందిన 11 మంది ఎమ్మెల్యేల్లో 8 మంది బీజేపీలో చేరారు. దిగంబర్ కామత్, మైఖేల్ లోబో, డెలిలా లోబో, రాజేష్ పల్దేశాయ్, కేదార్ నాయక్, సంకల్ప్ అమోంకర్, అలెక్సో సిక్వేరా, రుడాల్ఫ్ ఫెర్నాండెజ్ కమలం పార్టీలో చేరినవారిలో ఉన్నారు. ప్రధాని మోడీ, సీఎం ప్రమోద్ సావంత్‌లను బలోపేతం చేసేందుకే బీజేపీలో చేరామని మైఖేల్ లోబో తెలిపారు. గోవా అసెంబ్లీలో మొత్తం 40 మంది సభ్యులు ఉన్నారు. ఇందులో బీజేపీకి 20 మంది, కాంగ్రెస్‌కు - మిగతా 2లో



## కొనసాగుతున్న రాహుల్ భారత్ జోడో యాత్ర

**చైనాకు అప్పనంగా వేయి కిలోమీటర్ల భూభాగం అప్పగింత**

**తిరువనంతపురం,సెప్టెంబర్14(ప్రజామంటలు):** రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకొనసాగుతోంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దాదాపు 1,000 చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని చైనా కు అప్పగించిదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఎటువంటి పోరాటం లేకుండానే ఇచ్చేసిన ఈ భూమిని తిరిగి ఎలా స్వాధీనం చేసుకుంటారో చెప్పాలని డిమాండ్ చేశారు. 2020 ఏప్రిల్ నాటికి ఉన్న స్థితిని పునరుద్ధరించాలని భారత దేశం చేసిన డిమాండ్‌ను చైనా తిరస్కరించిందని చెప్పారు. ఎంత భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకుంటారో ప్రభుత్వం చెప్పగలదా అని బుధవారం ఇచ్చిన ట్వీట్‌లో ప్రశ్నించారు. రాహుల్ గాంధీ బుధవారం - మిగతా 2లో

### అసెంబ్లీ నుంచి బయటకు పంపి

# గొంతు నొక్కారు...

**కేసీఆర్ తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదు**

**తనకు..తన కుటుంబానికి ఏం జరిగినా కెసిఆర్‌దే బాధ్యత**

**కాంగ్రెస్ కూడా నిలదీయలేని దుస్థితిలో ఉంది**

**మీడియాతో ఈటెల రాజేందర్ వెల్లడి**

**హైదరాబాద్,సెప్టెంబర్14(ప్రజామంటలు):** కేసీఆర్ తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తేలేదని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తెలిపారు. గతంలో నయీం ముఠా బెదిరించినప్పుడే భయపడలేదని.. ఇప్పుడు కేసీఆర్‌కు ఎలా భయపడతానని అన్నారు. తనకు తన కుటుంబసభ్యులకు ఏమైనా జరిగితే కేసీఆర్ దే బాధ్యత అని చెప్పారు. తప్పు చేసినవాళ్లు దొరలెక్క ఉంటున్నారని.. ప్రజల కోసం పనిచేసేవాళ్లకు శిక్షలు వేస్తున్నారని ఆరోపించారు. శాసనసభలో బీజేపీ హక్కులను ప్రభుత్వం కాలరాసిందని ఈటల ఆరోపించారు. స్పీకర్‌ను మరమనిషి అన్నందుకు తనకు శిక్ష వేశారని.. మరి కేసీఆర్ అన్న మాటలకు ఎన్ని శిక్షలు వేయాలని ప్రశ్నించారు. అసెంబ్లీలో తమ గొంతు నొక్కుతున్నారని.. ఒక సభ్యుడు ఉన్నా బీఏసీలో పాల్గొనేందుకు అవకాశం ఇచ్చేవారని తెలిపారు. బీఏసీ అంశం గురించి రఘునందన్ రావు అడిగినా స్పీకర్ పట్టించుకోలేదన్నారు. కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. కేసీఆర్ ను ఓడగొట్టేవరకు నిద్రపోను అని వ్యాఖ్యానించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ...నాది కానీ, నా కుటుంబ సభ్యులది కానీ ఒక్క రక్తం బొట్టు కారినా.. పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అని అన్నారు. హుజూరాబాద్‌లో విచ్చలవిడిగా గన్ లైసెన్స్‌లు ఇచ్చారని ఆరోపించారు. కేసీఆర్‌ను ఓడించేవరకు నిద్రపోనంటూ బీజేపీ ఎమ్మెల్యే శపథం చేశారు. అవసరాల కోసం కేసీఆర్‌తో ఎమ్మెల్యేలు ఉన్నారని.. కొన్ని రోజులు ఆగితే టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బీజేపీలోకి క్యూ కడతారంటూ ఆసక్తిక వ్యాఖ్యలు చేశారు. తనను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయటం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టన్నారు. సంస్కారహీనుడు, అబద్దాలకోరు, చండాలంగా మాట్లాడే వ్యక్తి కేసీఆర్ మాత్రమే అంటూ విరుచుకుపడ్డారు. షర్మిల భాషపై స్పీకర్‌కు ఫిర్యాదు చేయటం దిక్కుమాలిన చర్య అని అన్నారు. వ్యక్తికి కాదు.. ప్రధాని కుర్చీకి గౌరవం ఇవ్వాలని భట్టిని ఉద్దేశించి అసెంబ్లీలో కేసీఆర్ అనలేదా? అని ప్రశ్నించారు. సభ్యుల హక్కులను కాపాడాల్సిన స్పీకరే .. తన హక్కులను కాలరాశారని మండిపడ్డారు. మళ్ళీ ఎప్పుడు అసెంబ్లీ సమావేశాలు జరిగినా హాజరై తీరుతానని స్పష్టం చేశారు. సభ జరుగుతున్న తీరును కాంగ్రెస్ ప్రశ్నించకపోవటం సిగ్గుచేటన్నారు. బీఏసీ సమావేశానికి బీజేపీని ఎందుకు పిలవటం లేదని అడిగితే సమాధానం చెప్పటం లేదని తెలిపారు. రైతుల సమస్యలు ప్రతిపక్ష కాంగ్రెస్‌కు పట్టదా అంటూ నిలదీశారు.



కేసీఆర్‌కు దమ్ముంటే ప్రజా తీర్పును కోరటానికి రావాలని సవాల్ విసిరారు. నమ్మిన సిద్ధాంతం కోసం పని చేస్తున్నానని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. గవర్నర్ ప్రసంగం లేకుండా సభ ఎప్పుడు జరగలేదని ఈటల అన్నారు. రుణమాఫీ చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజాసమస్యలను అసెంబ్లీలో చర్చించలేదని మండిపడ్డారు. ప్రజలు హుజూరాబాద్ లో కేసీఆర్ ను తిరస్కరించి.. సభలోకి నన్ను పంపారని చెప్పారు. అటువంటిది తనను సభ నుంచి వెళ్లగొట్టారని మండిపడ్డారు.

## రూబీ హోటల్‌పై కేంద్రం విచారణ

- విద్యుత్ బైక్‌ల దహనంపై కేంద్రం ఉన్నతస్థాయి విచారణ
- ఇద్దరు అధికారులతో కమిటీ వేసిన కేంద్ర రవాణాశాఖ
- ఘటనకు సంబంధించి నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు



**హైదరాబాద్,సెప్టెంబర్14(ప్రజామంటలు):** రైసికింద్రాబాద్ రూబీ మోటార్స్‌లో విద్యుత్ బైక్‌ల దహనం ఘటనపై కేంద్రం ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించింది. ఈ ఘటనకు సంబంధించి రంగంలోకి దిగిన కేంద్ర రవాణాశాఖ వాస్తవాలు తెలుసుకునేందుకు ఇద్దరు అధికారులతో కమిటీని నియమించింది.

ఈ బైక్ పేలుళ్లపై విచారణ చేపట్టారు. - మిగతా 2లో

## బిజెపి అధికారంలోకి వస్తే విద్య, వైద్యం ఉచితం

**పాదయాత్రలో చాయ్‌పే చర్చ కార్యక్రమంలో బండి**



**హైదరాబాద్,సెప్టెంబర్14(ప్రజామంటలు):** బీజేపీ అధికారంలోకి వస్తే ఉచిత విద్య, ఉచిత వైద్యం అందిస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తెలిపారు. - మిగతా 2లో


## మూడు రోజులు జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలు

**అత్యంత ఘనంగా ఉత్సవాలను నిర్వహించాలి : జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సిఎస్ సోమేశ్‌కుమార్**



**హైదరాబాద్,సెప్టెంబర్14(ప్రజామంటలు):** మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ ఆదేశించారు. ాష్ట్ర ప్రభుత్వం అత్యంత ఘనంగా ఉత్సవాలను నిర్వహించాలని నిర్ణయించిందని, ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసిందని తెలిపారు. బుధవారం తెలంగాణ జాతీయ సమైఖ్యతా వజ్రోత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు, ఇతర అధికారులతో డీజీపీతో మహేందర్‌రెడ్డితో కలిసి సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మూడు రోజుల పాటు నిర్వహించే వజ్రోత్సవాలలో భాగంగా 16వ తేదీన జరిగే ర్యాలీ, సభకు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కలెక్టర్లు విస్తృత ఏర్పాట్లు - మిగతా 2లో

## ప్రజానాడి




## చెరువులపై హక్కులు మత్స్యకారులకే..

**పెద్ద చెరువులో చేపలు వదిలిన మంత్రులు**

**రాష్ట్రంలో సంక్షేమ పథకాలు దేశానికి అదర్శమని వెల్లడి**



**నల్లగొండ,సెప్టెంబర్14(ప్రజామంటలు):** మత్స్యకారులు దళారులకు తక్కువ ధరకు చేపలు అమ్మి నష్టపోవద్దని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. చెరువులపై పూర్తి హక్కులు మత్స్యకారులకే ఉన్నాయని అన్నారు. బుధవారం మునుగోడు మండలం కిష్టాపురం గ్రామంలో మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీష్ రెడ్డి గొర్రెలకు, పశువులకు వ్యాక్సినేషన్‌ను ప్రారంభించారు. అనంతరం గ్రామ పెద్ద చెరువులో ఉచిత చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ..ఉద్యమ సమయంలోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పై కార్యాచరణ రూపొందించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. ఉద్యమ నాయకుడే ముఖ్యమంత్రి కావడం మనందరి అదృష్టం అన్నారు.65 ఏండ్లలో జరగని అభివృద్ధి, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 8 సంవత్సరాలలో జరిగిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఫ్లోరిన్ సమస్య ఎందుకు పరిష్కరించలేదు. 24 గంటలు విద్యుత్ ఇస్తామంటే ఎవరన్న వద్దన్నారా? అని ప్రశ్నించారు. మీరు మీ అభివృద్ధి కోసం పని చేశారు. సీఎం కేసీఆర్ ప్రజల అభివృద్ధి కోసం పని చేస్తున్నారని స్పష్టం చేశారు. ప్రభుత్వం గొల్ల, కురుమలకు సబ్సిడీపై గొర్రెలను పంపిణీ చేస్తుంది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం - మిగతా 2లో

### బిజెపిని ఓడించేందుకే టిఆర్ఎస్‌కు మద్దతు

**తెలంగాణలో పాగాకే బిజెపి మునుగోడు కుట్రలు**

**మండిపడ్డ సిపిఎం నేత తమ్మినేని వీరభద్రం**

**హైదరాబాద్,సెప్టెంబర్14(ప్రజామంటలు):** బీజేపీని ఓడించేందుకే మునుగోడులో టీఆరెస్‌తో పొత్తు పెట్టుకున్నామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. మునుగోడు ఉప ఎన్నిక, సెప్టెంబర్ 17 తదితర అంశాలపై తమ్మినేని వీరభద్రం మాట్లాడారు. ప్రతి పక్షాల ప్రభుత్వాలను కూల గొడుతూ బీజేపీ తమ ప్రభు త్వాలను ఏర్పాటు చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో కూడా ఎలాగైనా పాగా వేయాలనే బీజేపీ మునుగోడు ఉప ఎన్నికకు కుట్రలు



- మిగతా 2లో

# ఉద్యమకారుల చిత్రాలతో ఫోటో ఎగ్జిబిషన్

(మొదటి పేజీ తరువాయి)

ఘటనను గవర్నర్ తన ప్రసంగంలో గుర్తు చేసుకున్నారు. ఇలాంటి ఘటనలు అనేకం ఆనాడు చోటు చేసుకున్నాయన్నారు. ఈ తరహా ఘటనలను ఎలా మర్చిపోతామని ఆమె ప్రశ్నించారు. ఈ ఘటనల్లో



చనిపోయినవారు మన సోదరులు, సోదరీమణులని ఆమె చెప్పారు. అమరుల రక్తం తెలంగాణపై చిందిన విషయాన్ని ఆమె ప్రస్తావించారు. బైరాన్ పల్లిలో 90 మందిని చంపిన ఉదంతాన్ని గవర్నర్ తన ప్రసంగంలో ప్రస్తావించారు. గత చరిత్రను దాచిపెట్టలేమన్నారు. ఈ తరం యువత ఆనాడు చోటు చేసుకున్న ఘటనల గురించి తెలుసుకోవాలన్నారు. రజాకారు మూకలు ఈ దాడులు చేశారని గవర్నర్ తమిళిసై గుర్తు చేశారు. గతంలో హైద్రాబాద్ రాష్ట్రంలో కర్ణాటక, మహారాష్ట్రలోని పలు ప్రాంతాలు ఉండేవన్నారు. కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ముఖ్యమంత్రులను కూడా ఆహ్వానం పంపింది కేంద్రం. హైద్రాబాద్ వేదికగా నిర్వహించే తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొంటారు. నిజాం పాలన ఉండి ఈ ప్రాంతాలు కూడ ఆనాడు విముక్తి పొందినందున ఈ రెండు రాష్ట్రాలకు చెందిన సీఎంలకు కూడా కేంద్రం ఆహ్వానం పంపింది.

# రూబీ హోటల్‌పై కేంద్రం విచారణ

(మొదటి పేజీ తరువాయి)

బ్యాటరీలు ఎందుకు పేలాయి.. సరైన జాగ్రత్తలు తీసుకోలేదా అనే కోణంలో విచారణ జరుగనుంది. ఈ ఏడాది దేశవ్యాప్తంగా ఈ బైక్ బ్యాటరీలు పేలిన ఘటనపై కేంద్ర రవాణాశాఖ అప్రమత్తమైంది. కాగా.. ఈ ఘటనకు సంబంధించి పోలీసుశాఖ ఇప్పటికే ప్రాథమిక నివేదికను అందజేసింది. బ్యాటరీ పేలుళ్లే ప్రమాదానికి కారణమని పోలీసులు చెబుతున్నారు. సికింద్రాబాద్ ఎలక్ట్రిక్ స్కూటర్ల షోరూంలో ఈనెల 12న భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది సజీవదహనం అయ్యారు. ఈ-స్కూటర్లు ఒక్కొక్కటిగా వరుసపెట్టి పేలడంతో.. ఆ ప్రాంతంలో భారీ శబ్దాలు వచ్చాయి. చూస్తుండగానే దట్టమైన పొగ, మంటలు షోరూం పైన ఉన్న రూబీ హోటల్‌కు వ్యాపించాయి. హోటల్‌లో దిగిన పలువురు పొగలకు ఉక్కిరిబిక్కిరయ్యారు. ఎనిమిది మంది సజీవదహనం కాగా... మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. ఇంకొందరు ప్రాణభయంతో పైనుంచి కిందకు దూకి తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాద సమయంలో హోటల్‌లో 25 మంది బస చేసినట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే సికింద్రాబాద్ రూబీ లాడ్జి అగ్నిప్రమాద ఘటనలో పోలీసులు నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. ప్రమాదం తర్వాత పరారీలో ఉన్న నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు నలుగురి అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో రూబీ లాడ్జి, ఎలక్ట్రిక్ స్కూటర్ల షోరూంల నిర్వాహకులైన తండ్రీకుమారుడు రాజేందర్ సింగ్, సునీత్ సింగ్, మేనేజర్ సుదర్శన్ నాయుడు, సూపర్‌వైజర్ ఉన్నారు. నిందితులైన తండ్రీ కుమారుడు ప్రమాదం తర్వాత పరారయ్యారని పోలీసులు తెలిపారు. వీరు కిషన్‌బాగ్‌లోని బంధువుల ఇంట్లో తలదాచుకున్నారని వెల్లడించారు. ఇప్పటికే అగ్నిప్రమాద ఘటనపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు. నిందితులను పూర్తిగా విచారించిన తర్వాత ఘటనకు గల కారణాలు, లోటుపాట్లు అన్నీ వివరిస్తామని పోలీసులు పేర్కొన్నారు. సెల్లార్‌లో ఎటువంటి అనుమతుల్లేకుండా స్కూటర్ల షోరూం నడుపుతున్నారని పోలీసులు తెలిపారు. ఆ భవనంలో అసలు అగ్నిమాపక నిబంధనలేవీ పాటించలేదని గుర్తించినట్లు వెల్లడించారు. ప్రమాదం నుంచి బయటపడిన మన్మోహన్ ఖన్నా ఇచ్చిన ఫిర్యాదు మేరకు మోండా మార్కెట్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు.



# మూడు రోజులు జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

చేయాలన్నారు. కలెక్టర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈనెల 14 వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు. 17న హైదరాబాద్‌లో ప్రధాన కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు జాతీయ జెండాను ఎగువేస్తారని తెలిపారు. జిల్లా, మండల, గ్రామ పంచాయతీ ప్రధాన కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. హైదరాబాద్‌లో జరిగే ఆదివాసీ, బంజారా భవన్‌ల ప్రారంభోత్సవం అనంతరం జరిగే బహిరంగ సభకు పెద్ద ఎత్తున గిరిజనులను తరలించేందుకు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 18న అన్ని జిల్లా కేంద్రాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, అదేరోజు స్వాతంత్య సమరయోధులు, కళాకారులకు సన్మానాలు నిర్వహించాలన్నారు.

# చెరువులపై హక్కులు మత్స్యకారులకే..

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగుతాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ బండ ప్రకాష్, ఫిష్ అండ్ గోట్ సంస్థ చైర్మన్ దూదిమెట్ల బలరాజ్ యాదవ్, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, తదితరులు ఉన్నారు. మంత్రి జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి సన్నాసులకు కార్యకర్తలు గట్టిగా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం కేసీఆర్ లాంటి నాయకుడు ఉండడం తెలంగాణ ప్రజల అదృష్టమని ఆయన లేకపోతే రాష్ట్రం వచ్చేదే కాదన్నారు. మునుగోడు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఈ ప్రాతంలో రెండు భారీ ప్రాజెక్టులను ప్రభుత్వం చేపట్టిందన్నారు. దేశవ్యాప్తంగా సీఎం



టీఆర్ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని అన్నారు. మొక్కవోని ధైర్యంతో రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ సీఎం అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని విశ్వసించిన ప్రజలు రెండు పర్యాయాలు అధికారం కట్టబెట్టారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలోనూ లేవన్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, 24గంటల ఉచిత కరెంట్ లాంటి సంక్షేమ కార్యక్రమాలు టీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యపడ్డాయన్నారు. 100శాతం సీఎం కేసీఆర్ ఆలోచనల నుంచి ఈ పథకాలు పుట్టుకొచ్చాయన్నారు. ఈ పథకాలు కేసీఆర్ ఇంట్లో నుంచి ఇస్తున్నాడా అని ప్రచారం చేసే కేసీఆర్‌కు ఆదరణ పెరిగిందని ఆయన నాయకత్వాన్ని దేశ ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్‌కు వస్తున్న ఆదరణను ఓర్వలేకనే ప్రధాని మోదీ రాష్ట్రంపై పగబట్టాడని విమర్శించారు. సంక్షేమ పథకాలు అడ్డుకునేందుకు కేంద్రం కుట్ర పన్నుతుం దన్నారు. పొరుగు రాష్ట్రాలైన ఏపీ, మహారాష్ట్ర, కర్ణాటక రైతులు తెలంగాణలో గుంటెడు జాగా ఉండాలని కోరుకుంటున్నారని తెలిపారు. కొత్త రాష్ట్రంలో సాధ్యపడిన 24గంటల ఉచిత విద్యుత్ గుజరాత్‌లో ఎందుకు సాధ్యపడదని రైతులు అక్కడి ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారన్నారు. కేసీఆర్ దమ్మున్న నేత అని, ఆయన్ని అడ్డుకునే దమ్ము ఎవరికీ లేదన్నారు.

# బిజెపి అధికారంలోకి వస్తే విద్య, వైద్యం ఉచితం

(మొదటి పేజీ తరువాయి)

పాదయాత్రలో భాగంగా కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో ఆయన చాయ్ పే చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలను సంజయ్ దృష్టికి తీసుకొచ్చారు. అర్హులకు దళితబంధు, డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వడం లేదని వాపోయారు. కాలనీలో పార్కులు కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ పాలనలలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా మని.. తమ సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. రానున్నది బీజేపీ ప్రభుత్వమేనని..అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కమ్యూనిటీ సెంటర్ నుంచి మూడోరోజు బండి సంజయ్ పాదయాత్ర ప్రారంభమైంది. శేష గ్రాండ్ హోటల్, రెయిన్‌బో విస్టాస్, అంజయ్య నగర్, చిత్తారమ్మ ఆలయం, మూసాపేట, భరత్ నగర్ అండర్ బ్రిడ్జి, జింకలవాడ, దీన్ దయాల్ నగర్, పైపులైను రోడ్డు, శోభనా థియేటర్ మీదుగా బాలానగర్ గ్రామం వరకు ఈ యాత్ర కొనసాగనుంది. వీఆర్‌ఏలపై పోలీసుల లాఠీచార్జ్ ను నిరసిస్తూ నల్లబ్యాడ్జిలు ధరించి పాదయాత్ర చేపట్టారు. బాలనగర్ గ్రామం సమీపంలో బండి సంజయ్ రాత్రి బస చేయనున్నారు. బుధవారం మొత్తం 13 కిలోమీటర్ల మేర బీజేపీ అధ్యక్షుడి పాదయాత్ర కొనసాగనుంది. వీఆర్‌ఏలపై కేసీఆర్ సర్కార్ లాఠీ ఛార్జ్ ను నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు, కండువాలు ధరించి గంటసేపు బండి సంజయ్ పాదయాత్ర చేపట్టారు.

# బిజెపిని ఓడించేందుకే టిఆర్ఎస్‌కు మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

చేసిందన్నారు. రాజగోపాల్ రెడ్డిని గెలిపిస్తే నెల రోజుల్లో టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూలగొడుతామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పడం అందుకు నిదర్శనమన్నారు. అభివృద్ధి కోసమే తాను రాజీనామా చేసినట్లు రాజాగోపాల్ రెడ్డి కుంటి సాకులు చెబుతున్నారని ఆరోపించారు. మునుగోడులో టీఆర్ఎస్, బీజేపీ మధ్యే తీవ్ర పోటీ ఉండనుందని, బీజేపీని ఓడించేందుకే తాము టీఆర్ఎస్ కు మద్దతు పలుకుతున్నట్లు మరోసారి స్పష్టం చేశారు. అయితే టీఆర్ఎస్ కు తమ మద్దతు మునుగోడు ఉప ఎన్నిక వరకేనని, ప్రజా సమస్యలపై టీఆర్ఎస్ పై తమ పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. సెప్టెంబర్ 17ను విమోచన దినంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, కానీ తెలంగాణ సాయుధ పోరాటానికి.. బీజేపీకి ఏమాత్రం సంబంధం లేదని చెప్పారు. చరిత్రను వక్రీకరిస్తోందని, మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతోందని బీజేపీపై మండిపడ్డారు. సాయుధ పోరులో నిజాంకు వ్యతిరేకంగా ముస్లింలు కూడా పోరాడారని గుర్తు చేశారు. సెప్టెంబర్ 10 నుంచి 17 వరకు సీపీఎం ఆధ్వర్యంలో సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, వీటిలో పార్టీ కేంద్ర నాయకులు పాల్గొంటారని వెల్లడించారు. విభజన చట్టంలోని హామీలను నెరవేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు.

# గోవాలో కాంగ్రెస్‌కు షాక్

(మొదటి పేజీ తరువాయి)

11 మంది సభ్యులున్నారు. 2019 జులైలోనూ.. 10 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీజేపీలో చేరారు. మూడింట రెండొంతుల మంది పార్టీని వీడితే ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత వేటును తప్పించుకునే అవకాశం ఉంటుంది. గతంలో కూడా కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పార్టీ మారుతారనే వార్తలు వచ్చినా.. అధిష్టానం చర్యలతో అది సద్దుమణిగింది. గోవా అసెంబ్లీలో కాంగ్రెస్‌కు 11 మంది సభ్యులు ఉండగా.. అందులో 8 మంది భాజపాలోకి జంప్ అయ్యేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు గోవా సీఎం ప్రమోద్ సావంత్, అసెంబ్లీ స్పీకర్‌తో భేటీ అయ్యారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న తమతో కలిసేందుకు వీరంతా ముందు కొచ్చారని ఆ రాష్ట్ర భాజపా అధ్యక్షుడు సదానంద్ శేఠ్ వెల్లడించారు. సావంత్‌ను కలిసిన నాయకుల జాబితాలో గోవా మాజీ ముఖ్యమంత్రి దిగంబర్ కామత్, మైకెల్ లోబో సహా ఎనిమిది మంది ఎమ్మెల్యేలున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్‌గా మారాయి. గోవాలో ఈ ఏడాదే అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. 40 స్థానాలకు గానూ భాజపా 20 సీట్లు దక్కించుకొంది. మెజార్టీ మార్కుకు ఒక్క సీటు తగ్గడంతో మిత్రపక్షాలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఇదే ఎన్నికల్లో కాంగ్రెస్ 11 స్థానాల్లో విజయం సాధించింది. రెండు నెలల క్రితం కూడా కొందరు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ సమావేశానికి గైర్హాజరైన సమయంలోనూ ఈ తరహా వార్తలే వచ్చాయి. గోవా అసెంబ్లీ సమావేశానికి ఒక రోజు ముందు కాంగ్రెస్ పార్టీ సమావేశం ఏర్పాటు చేయగా.. ఏడుగురు ఎమ్మెల్యేలు హాజరుకాలేదు. త్వరలోనే వారంతా భాజపాలో చేరతారన్న వార్తలు గుప్పుమన్నాయి. అయితే కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ.. సీనియర్ నేత ముకుల్ వాస్నిక్‌ను రంగంలోకి దింపి నాటి సంక్షోభం సద్దుమణిగేలా చూశారు. ఇక 2019లో కూడా 15 మంది ఎమ్మెల్యేల్లో 10 మంది భాజపాలో చేరిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే.. ఒకవైపు కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపేందుకు అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టిన తరుణంలో తాజా పరిణామాలు పార్టీకి గట్టిదెబ్బగానే భావిస్తున్నారు.

# మొక్కలు నాటడం జీవన విధానం కావాలి

## కొత్తగూడ బొటానికల్ గార్డెన్స్‌లో జమ్మిమొక్క నాటిని మంత్రి

**హైదరాబాద్,సెప్టెంబర్14:** మొక్కలు నాటడం, పచ్చదనం పెంచటం జీవన విధానంలో భాగం కావాలి అని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర వృక్షం జమ్మిని ప్రతి ఊరిలో, ప్రతి గుడిలో నెలకొల్పాలనే ఉద్దేశంతో గ్రీన్ ఇండియా చాలెంజ్ ప్రారంభించిన వినూత్న కార్యక్రమం రెండో యేడాదిలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్,ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు రమణాచారి తో కలిసి కొత్తగూడ బొటానికల్ గార్డెన్స్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ లో జమ్మి మొక్కలు నాటి రెండో విడతను లాంఛనంగా ప్రారంభించారు.

దసరా పండగ సందర్భంగా అన్ని గ్రామాలు, గుడుల్లో కలిపి లక్షా ఇరవై వేల జమ్మి మొక్కలను నాటేలా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ తో కలిసి అటవీ, దేవాదాయ శాఖలు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణలో దసరా నాడు జమ్మి చెట్టును పూజించడం ఆచారం. జమ్మి ఆకులను బంధుమిత్రులకు ఇచ్చిపుచ్చుకుని అందరికీ మంచి జరగాలని కోరుకోవటం కూడా ఆనవాయితీ. ఈ ప్రాధాన్యతల దృష్ట్యా రానున్న దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఊరఊ÷ఎరుకో జమ్మిచెట్టు- గుడిగుడికో జమ్మి చెట్టు కార్యక్రమం ఎంపీ సంతోష్ కుమార్ తీసుకోవటాన్ని ఆహ్వానిస్తున్నామని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. కొత్తగూడ బొటానికల్ గార్డెన్స్ వాకర్స్ అసోసియేషన్ తమ గౌరవ



అధ్యక్షుడిగా ఎంపీ సంతోష్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బొటానికల్ గా÷-డఞ÷న్స్ విశిష్టతను కాపాడేందుకు తనవంతుగా ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా ఎంపీ హామీఇచ్చారు. వజ్రోత్సవ వేడుకల సదర్భంగా వాకర్స్ అసోసియేషన్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన రన్ ఫర్ పీస్ కార్యక్రమం పోస్టర్, టీషర్ట్స్ ను మంత్రితో కలిసి ఎంపీ సంతోష్ కుమార్ ఆవిష్కరించారు.



# కొనసాగుతున్న రాహుల్ భారత్ జోడో యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

భారత్ జోడో యాత్రలో పాల్గొన్నారు. అంతకుముందు కేరళలోని శివగిరి మఠాన్ని సందర్శించి, సంఘ సంస్కర్త శ్రీ నారాయణగురుకు పూజలు చేశారు. మఠంలోని స్వామీజీలతో మాట్లాడారు. వైకులం కూడలి నుంచి బుధవారం ఉదయం 7.30 గంటలకు నాలుగో రోజు భారత్ జోడో యాత్రను రాహుల్ ప్రారంభించారు.

# నిమ్స్ కొత్త డైరెక్టర్‌గా డాక్టర్ రామ్మూర్తి

**హైదరాబాద్,సెప్టెంబర్14:** నిమ్స్ కొత్త డైరెక్టర్‌గా డాక్టర్ రామ్మూర్తి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం నిమ్స్ డైరెక్టర్ గా ఉన్న డాక్టర్ కె.మనోహర్ సెలవుల్లో ఉన్నారు. ఆయన స్థానంలో నిమ్స్ డీన్ గా పని చేస్తున్న డాక్టర్ రామ్మూర్తికి నిమ్స్ డైరెక్టర్ గా అడిషనల్ ఛార్జ్ ఇస్తూ నిమ్స్ ఎగ్జిగ్యూటివ్ రిజిస్ట్రార్ ఉత్తర్వులు ఇచ్చారు.

కాగా.. నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ మనోహర్ ఇటీవల గుండెనొప్పితో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. అయితే నిమ్స్ డైరెక్టర్ గా ఉండి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సకు వెళ్లడం ఏంటనే దానిపై తీవ్ర వివాదం చెలరేగింది. నిమ్స్ ప్రతిష్టను డాక్టర్ మనోహర్ దిగజారుస్తున్నారని ఉద్యోగులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపక్షాల నాయకులు కూడా ఈ విషయమై తీవ్రంగా విమర్శించారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం డా.మనోహర్ ను సెలవుపై పంపి కొత్త డైరెక్టర్ ను నియమించినట్లు వార్తలు వస్తున్నాయి.

# నితీశ్ ఫెవికాల్‌లా అతుక్కుపోగలరు

## తాజాగా సిఎంతో ప్రశాంత్ కిశోర్ చర్చలు

**పాట్నా,సెప్టెంబర్14:** బీజేపీని వీడి రాష్ట్రీయ జనతాదళ్‌తో కలిసి మహాకూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఇప్పుడు మరింత దూకుడు పెంచారు. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు పావులు కదుపుతున్నారు. మిషన్ 2024 కోసం తీవ్రంగా ప్రయత్ని స్తున్నారు. ఇందులో భాగంగా ఆయన ఢిల్లీ వెళ్లి పలు విపక్షాల నేతలతో సమావేశమయ్యారు. కాగా, మంగళవారం సాయంత్రం నితీష్ కుమార్‌తో ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ భేటీ అయ్యారు. ముఖ్యమంత్రి నివాసంలో ఇరువురి మధ్య దాదాపు రెండు గంటల పాటు చర్చలు జరిగాయి. ఈ భేటీలో పవన్ వర్మ కూడా ఆయన వెంట ఉన్నారు. ప్రశాంత్ కిషోర్ ను వెంట తెచ్చుకునే బాధ్యతను పవన్ వర్మకు అప్పగించినట్లు సమాచారం. అయితే, గతంలో బీహార్ సీఎంపై నిరంతం విమర్శలు గుప్పించే ప్రశాంత్ కిషోర్.. ఈసారి మాత్రం సెటైర్లు సంధించారు. 'ఫెవికాల్' బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండాలని నితీష్ కుమార్ గురించి ప్రశాంత్ కిషోర్ అన్నారు. 'ఫెవికాల్ కంపెనీ వ్యక్తులు నన్ను కలిస్తే, నితీష్ కుమార్‌ను బ్రాండ్ అంబాసిడర్‌గా చేయమని నేను వారికి సలహా ఇస్తాను. ప్రభుత్వం ఎవరిదైనా ఆయన మాత్రం కుర్చీకి అతుక్కుపోతారంటూ కామెంట్ చేశారు. మహాకూటమిలోని సభ్యులు ఇకపై కలిసి ఉండరని అన్నారు. ఇక నితీష్ కుమార్ చుట్టూ తిరగరని ఎవరూ హామీ ఇవ్వలేరని ప్రశాంత్ కిషోర్ అన్నారు. బీహార్‌లో జరిగే రాజకీయ పరిణామాలు దేశ రాజకీయాలపై ప్రభావం చూపుతాయా అని ప్రశాంత్ కిషోర్‌ను మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన సూటిగా సమాధానం చెప్పారు.

అలా జరుగుతుందని తాను అనుకోవడం లేదన్నారు. ఇది రాష్ట్రానికి సంబంధించిన ప్రత్యేక సమావేశం అని స్పష్టం చేశారు. దీని ప్రభావం బీహార్‌కే పరిమితం అని అన్నారు. జాతీయ రాజకీయాలపై పెద్దగా ప్రభావం చూపుతుందన్న నమ్మకం తనకు లేదన్నారు. బీహార్‌లో తదుపరి అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏర్పాటులో జరగవని నా రాజకీయ అవగాహన ఆధారంగా తాను ఖచ్చితంగా చెప్పగలనన్నారు.

# మాజీ ఎంపి కొత్తపల్లి గీత అరెస్ట్

## పంజాబ్ నేషనల్ బ్యాంక్‌కు రూ.42.79 కోట్ల రుణం ఎగవేత

### విచారణ జరిపి శిక్ష విధించిన సిబిఐ

**హైదరాబాద్,సెప్టెంబర్14:** విశాఖ జిల్లా అరకు మాజీ ఎంపీ కొత్తపల్లి గీతను సీబీఐ అరెస్ట్ చేసింది. పంజాబ్ నేషనల్ బ్యాంకుకు రూ.42.79 కోట్ల మేర మోసం చేసి ఎగవేశారనే అభియోగాలపై అరెస్ట్ చేసింది. మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకుని బెంగళూరు తరలించారు. విశ్వేశ్వర ఇన్‌ఫ్రాస్టక్చర్స్ పేరిట రుణం తీసుకుని ఎగ్గొట్టారని పంజాబ్ నేషనల్ బ్యాంక్ గతంలోనే సీబీఐకి ఫిర్యాదు చేసింది. ఈ పలు వివరాలను సీబీఐ ఫిర్యాదులో పేర్కొంది.



వీటి ఆధారంగా ఇదివరకే సీబీఐ విచారణ ప్రారంభించింది. గతంలోనే విశ్వేశ్వర్ ఇన్‌ఫ్రాస్టక్చర్స్ డైరెక్టర్లతోపాటు కొత్తపల్లి గీత, ఆమె భర్తకు కూడా నోటీసులు ఇచ్చి విచారణ చేసింది. కాగా కొత్తపల్లి గీతను బెంగళూరులో ప్రశ్నించి సాయంత్రంలోగా కోర్టు ముందు ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. మరోవైపు ఆమె భర్త భర్త రామకోటేశ్వరరావుపై కూడా రుణ ఎగవేత ఆరోపణలు ఉండడంతో అతడిని కూడా అరెస్ట్ చేసే అవకాశాలున్నాయి. పంజాబ్ బ్యాంక్ నుంచి 52 కోట్ల రూపాయల రుణం తీసుకుని.. తిరిగి చెల్లించని నేపథ్యంలో గీత దంపతులపై సీబీఐ అధికారులు గతంలో కేసు నమోదు చేశారు. విశ్వేశ్వర ఇన్‌ఫ్రాస్టక్చర్ పేరుతో రుణం తీసుకున్న గీత దంపతులు.. బ్యాంకుకు ఎగనామం పెట్టారు. ఈ కేసును విచారించిన సీబీఐ కోర్టు.. గీతకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా విధించింది. గీత భర్త పి.రామకోటేశ్వరరావుకు కూడా ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.లక్ష ఫైన్ వేసింది. ఈ స్కామ్‌కు సహకరించిన బ్యాంకు అధికారులు బీకే జయప్రకాషన్, కేకే అరవిందాక్షన్ కూ న్యాయస్థానం ఐదేళ్ల శిక్ష విధించింది. విశ్వశ్వర ఇన్ ఫ్రా ప్రై.లి.కు రూ.2లక్షల జరిమానా విధించిన సీబీఐ కోర్టు. 2015లో నమోదైన కేసులో.. మంగళవారం తీర్పిచ్చింది న్యాయస్థానం. కొత్తపల్లి గీత సహా నిందితులను అదుపులోకి తీసుకుంది సీబీఐ. గీత భర్త, బ్యాంకు అధికారులను చంచల్‌గూడ జైలుకు తరలించారు. ప్రస్తుతం వైద్యపరీక్షల కోసం గీతను హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కాగా తెలంగాణ హైకోర్టులో గీత బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.



బాసర జోన్ సిసి ఎఫ్ గా పదవీ బాధ్యతలు చేపట్టి మొట్ట మొదటిసారిగా జగిత్యాల క్షేత్ర పర్యటనకు విచ్చేసిన శరవణన్ (ఐఎఫ్ఎస్) ని అటవీ శాఖ కార్యాలయంలో జగిత్యాల జిల్లా అటవీశాఖ క్షేత్ర సిబ్బంది మరియు ఆఫీస్ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి ఆయనని ఘనంగా సత్కరించారు.

## నిరంతరం ప్రజా సేవలో శోభారాణి

### బతికేపల్లి సర్పంచ్ కు ఓమన్ తెలంగాణ ఫ్రెండ్స్ అవార్డు

**జగిత్యాల సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):** నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమై బతికేపల్లి గ్రామభివృద్ధికి పాటుపడుతున్నారని సర్పంచ్ తాటిపర్తి శోభారాణి ని



ఒమాన్ తెలంగాణ ఫ్రెండ్స్ అధ్యక్షులు డాక్టర్ నరేంద్ర పన్నీరు అభిందించారు. బుధవారం పెగడపల్లి మండలం బతికపెల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి సేవలను అభినందిస్తూ జగిత్యాలలో ఓమన్ తెలంగాణ ఫ్రెండ్స్ అవార్డు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేంద్ర పన్నీరు మాట్లాడుతూ.... శోభారాణి సామాజిక భాద్యతతో గ్రామభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నారని కొనియాడారు. మున్ముందు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ఉత్తమ సర్పంచ్ గా పేరు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఓమాన్ తెలంగాణ ఫ్రెండ్స్ అధ్యక్షులు డాక్టర్ నరేంద్ర పన్నీరు, ఉపాధ్యక్షులు మంచికట్ల కుమార్, కార్యదర్శి వంకాయల కార్తీక్, గౌరవ సభ్యులు భైరి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ 24 వ వార్డ్ కి చెందిన



ధ్యావర శెట్టి జనార్దన్ కి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 1లక్ష 25 వేల రూపాయల విలువగల చెక్కును,జగిత్యాల పట్టణ 44 వ వార్డు కి చెందిన అర్వపల్లి రాజేశం కి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 1 లక్ష 30 వేల రూపాయల విలువగల చెక్కులను లబ్దిదారులకు ఇంటికి వెళ్లి స్వయంగా అందజేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. వెంట వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ లు బోడ్ల జగదీష్,అల్లే గంగ సాగర్, జుంబర్తీ రాజ్ కుమార్, నాయకులు భోగ ప్రవీణ్, మంచాల కృష్ణ, టివి సూర్యం, వోద్ది రామ్మోహన్ రావు, అర్వపల్లి శ్రీనివాస్, రాజేందర్, దాసరి ప్రవీణ్, దాసు, గంప వేణు, శ్రీనివాస్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



జనగామ మున్సిపల్ పరిధి లోని 27 వార్డులో పెన్షన్ కార్డ్స్ పంపిణీ చేస్తున్న వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త. పాల్గొన్న స్థానిక బిల్ కలెక్టర్ సంపత్ వార్డు సభ్యులు.

# ప్రవాసీలకు ఐక్యరాజ్య సమితి వేతన రక్షణ నిధి ఏర్పాటు చేయాలి

**ఖతార్ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):** ఆసియా-గల్ఫ్ వేదికపై మెరిసిన తెలంగాణ తేజం స్వదేశ్ పరికిపండ్ల వలసలపై ఖతార్ లో జరుగుతున్న ఆసియా-గల్ఫ్ దేశాల చర్చా సమావేశంలో మంగళవారం ప్రవాసి కార్మికుల వేతనాల రక్షణ అనే అంశంపై చర్చ జరిగింది. వేతనాలు చెల్లించకపోవడం, ఎగవేయడం అనే సమస్యను అధిగమించడానికి ఆసియా-గల్ఫ్ వలసల నడవా (మైగ్రేషన్ కారిడార్) లోని ఉత్తమ ఆచరణలు (గుడ్ ప్రాక్టీసెస్), అభ్యసనాలు ఎలా ఉన్నాయో పరిశీలనకు తీసుకున్నారు. వేతన సమస్యల పరిష్కారానికి ఏ విధమైన విధానాలు, వ్యవస్థలను రూపొందిస్తే బాగుంటుంది అనే దిశగా ఈ చర్చా సమావేశం (సెషన్) కొనసాగింది. ఈనెల 13 నుంచి 15 వరకు మూడు రోజుల పాటు ఖతార్ లో జరుగుతున్న రక్షిత, సక్రమ, క్రమబద్ధ వలసల కొరకు ప్రపంచ సంఘటిత ఒప్పందం (గ్లోబల్ కాంపాక్ట్ ఫర్ సేఫ్, ఆర్డర్లీ అండ్ రెగ్యులర్ మైగ్రేషన్ - జిసిఎం) అమలు సమావేశంలో భాగంగా ఈ చర్చా గోష్టి జరిగింది. ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ (ఐఓఎం), మైగ్రంట్ ఫోరం ఇన్ ఏసియా (ఎంఎఫ్ఏ) లు సంయుక్తంగా ఈ సమావేశం ఏర్పాటు చేశాయి. ఖతార్ ప్రభుత్వం అధికారిక ఆతిథ్యం ఇచ్చింది. క్షేత్ర స్థాయిలో గల్ఫ్ కార్మికుల సమస్యలు తెలిసిన వారు చర్చలో పాల్గొనడానికి అవకాశం ఇవ్వగా... తెలంగాణ ఎమిగ్రంట్స్ వెల్ఫేర్ ఫోరం ప్రతినిధి, ప్రవాసి కార్మిక నాయకుడు స్వదేశ్ పరికిపండ్ల ఈ చర్చలో పాల్గొన్నారు. ఐక్యరాజ్య సమితి ప్రవాసి కార్మికులకు వేతన రక్షణ నిధి ఏదైనా ఏర్పాటు చేసిందా? విదేశాల నుంచి అనుకోకుండా వాపస్ వచ్చిన వలస కార్మికులను రక్షించడానికి కార్మికులను పంపే మూలస్థాన దేశాలు ఏవైనా విధానాలు, శాశ్వత పరిష్కార వ్యవస్థలను కలిగి ఉన్నాయా? అనే ప్రశ్నలు వేసిన స్వదేశ్ అర్థవంతమైన చర్చకు తెరలేపారు. వేతనాలు, ఉద్యోగ అనంతర ప్రయోజనాలు నష్టపోయిన కార్మికులను ఆదుకోవడానికి ఐక్యరాజ్య సమితి ఒక సంక్షోభ నిధి ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. ప్రపంచ ఆర్థిక మాంద్యం, ఇరాక్, లిబియా, యెమెన్ లాంటి దేశాలలో యుద్ధ పరిస్థితులు,




దివాళా తీసిన కంపెనీలను మూసివేయడం, ఇమ్మిగ్రేషన్ నిబంధనలు ఉల్లంఘించి, వీసా గడువు ముగిసిన వారు ఎలాంటి జరిమానా, జైలు శిక్షలు లేకుండా దేశం విడిచి వెళ్ళడానికి గల్ఫ్ దేశాల ప్రభుత్వాలు 4-5 ఏళ్లకు ఒకసారి క్షమాభిక్ష (అమ్నెస్టీ) ప్రకటించడం, కోవిడ్19 మహమ్మారి లాంటి విపత్తు వలన వలస కార్మికులు బలవంతంగా ఆయా దేశాల నుండి నెట్టివేయబడి వారి వారి స్వదేశాలకు కట్టుబట్టలతో పంపబడుతున్నారని స్వదేశ్ వివరించారు. వివిధ కారణాలతో వలస కార్మికులను గల్ఫ్ దేశాల నుండి వారి స్వదేశాలకు వాపస్ పంపడం కొత్త ఏమీ కాదు... గత 30-35 ఏళ్లుగా జరుగుతున్నదే అని అన్నారు. ఇక ముందు కూడా ఇలా జరిగే అవకాశం ఉన్నందున ప్రభుత్వాలు సన్నద్ధత కలిగి ఉండాలని ఆయన సూచించారు.

# తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం

**జనగామ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):** తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య తెలిపారు. బుధవారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రాష్ట్ర చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ డిజిపి మహేందర్ రెడ్డి తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ఈనెల 16వ తేదీన ప్రతి నియోజకవర్గం లోనూ 15 వేల మందితో భారీ ఎత్తున ర్యాలీలు చేపట్టేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 8వ తరగతి నుండి పై తరగతులు చదువుతున్న విద్యార్థులను మాత్రమే ర్యాలీ అనుమతిస్తున్నామని స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు పాల్గొనేలా ప్రణాళిక రూపొందించామన్నారు. పాఠశాల విద్యార్థులను తరలించేందుకు స్కూలు బస్సులను ఏర్పాటు చేశామని, 17వ తేదీన హైదరాబాదులో ఆదివాసి భవన్ బంజారా భవన్ ప్రారంభోత్సవాలకు జిల్లా నుండి గిరిజన ఉద్యోగులు ప్రజాప్రతినిధులు స్వయం సహాయక సంఘాల మహిళ ప్రతినిధులు పాల్గొనేందుకు ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. 18వ తేదీన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ మాట్లాడుతూ 16న చేపట్టే ర్యాలీ తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను ఘనంగా తలపించేలా చేపట్టాలన్నారు , అదేవిధంగా భోజనాల ఏర్పాట్లు



ప్రణాళిక బద్ధంగా చేపట్టాలన్నారు. 17వ తేదీన గిరిజన ఉద్యోగులు ప్రజాప్రతినిధులు పంపించేందుకు బస్సులను ఏర్పాటు చేస్తూ ఎస్కార్ట్ లైసన్ ఆఫీసర్లను వెంట ఉంచాలన్నారు. పోస్టర్లతో ప్రచారం చేపట్టాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ జడ్పీ సీఈవో విజయలక్ష్మి డిఆర్డిఏ పిడి రాంరెడ్డి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో "దసరా కోలాటాల సంబరాలు" పోస్టర్ ఆవిష్కరణ

**గొల్లపల్లి సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండల కేంద్రంలో తెరాస మహిళా విభాగం ఆధ్వర్యంలో ఎల్.యం కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్ పర్సన్ కొప్పుల స్నేహలత ఆదేశాల మేరకు దసరా కోలాటాల సంబరాల పోటీలకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. బతుకమ్మ అంటే ప్రకృతే. ఆడపిల్లలను బతుకు అమ్మా అని మనసారా ఆశీర్వదించే పండుగ ఈ బతుకమ్మ పండుగ. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మన ఆడపడుచు ఇష్టమైన బతుకమ్మ పండుగ ప్రపంచంలోనే గుర్తింపు పొందింది, దీనికి ముఖ్య కారణం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారే. ఈ నెల 22 తేదీ నుండి ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కోలాట సంబరాల కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈ సెప్టెంబర్ 12.వ తేది నుండి సెప్టెంబర్ 20వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

**బహుమతుల వివరాలు:**

ప్రథమబహుమతి: రూ. 50,000/, ద్వితీయ బహుమతి రూ.30,000/, తృతీయ బహుమతి. రూ. 20,000/ ప్రతిభ కనబర్చిన మహిళకు ప్రత్యేక వ్యక్తిగత కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం అని అన్నారు. పోటీకి ఎటువంటి ఎంట్రీఫీజు లేదు. ధర్మపురి నియోజకవర్గ నుండి మొట్టమొదటి సారి మహిళల కోసం నిర్వహిస్తున్న ఈ పోటీలకు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని



కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నక్క శంకర్ జడ్పీటీసీ గోస్కుల జలందర పీఏసీస్ చైర్మన్ మాధవ్ రావ్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లం రమేష్ పార్టీ మహిళ అధ్యక్షురాలు మ్యాదరి లక్ష్మి పాతరాణి ఏఎంసి వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్ పట్టణ అధ్యక్షుడు పడాల జలందర్ మరియు మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

## 'సీపీఐ సత్యం' స్మారక స్థూపాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే సి.హెచ్. రాజారెడ్డి

**జనగామ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో సీపీఐ సత్యంగా పేరొందిన తొర్ర సత్యం స్థూపాన్ని జనగామ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ముందు నిర్మించిన స్మారక స్తూపాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు సి. హెచ్. రాజారెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యం గత 40 సంవత్సరాలుగా జనగామలో సీపీఐ పార్టీ నిర్మాణం, హామాలి కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసుకొని అనేక ఉద్యమాలు నడిపారని అన్నారు. సిపిఐ పార్టీలో చేరింది మొదలుకుని కడవరకు ఎన్ని కష్టాలు వచ్చిన బాధలు ఎదురైన ఎర్ర జెండాను విడువలేదని అందుకే ఆయన సీపీఐ సత్యంగా మారాడని కొనియాడారు. ప్రతి పోరాటంలో సత్యం కనిపిస్తారని, కుళ్ళిపోయి న కంపు కొడుతున్న రాజకీయాలలో, కార్మిక వర్గ దృక్పథంతో ఎర్రజెండాను వదల లేదని గుర్తు చేశారు. ఇలాంటి నాయకుని అడుగు జాడల్లో అందరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాతురి సుగుణమ్మ, ఆది సాయన్న, ఆకుల శ్రీనివాస్, మంగళంపల్లి జనార్దన్, కెమిడి మల్లయ్య, గుండెల్లి రాజు, యాదగిరి, సింగరయ్య, మోటే శ్రీశైలం, ఆకుల వేణు, కావటి యాదగిరి,



రావుల సాధనందం, చామకూర యాకుబ్, కామల్ల ఐలయ్య, తొర్ర లలిత, తొర్ర చెంద్రం, చక్రాల రఘు, రామాంజనేయులు, తొర్ర సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

### ఐసిడిఎస్ సూపర్వైజర్ రాణి

**జగిత్యాల సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):** పిల్లల్లో లోప పోషణ స్థాయి తగ్గించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అంగన్వాడీ టీచర్లు కృషి చేయాలని జగిత్యాల ఐసిడిఎస్ అర్బన్ సూపర్వైజర్ రాణి



అన్నారు. పోషణ మాసం లో భాగంగా బుధవారం జగిత్యాల పట్టణంలోని ఆర్ ఎన్ టి నగర్ అంగన్వాడి కేంద్రంలో సామూహిక సీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల బరువులు, ఎత్తులు, భుజం కొలతను తీసి వారి పోషణ స్థితిని తల్లిదండ్రులకు వివరించారు. లోప పోషణ కలిగిన పిల్లలు అనేక వ్యాధులకు గురవుతారని అలాంటి వారిపై తల్లిదండ్రులు కూడా దృష్టి పెట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. పౌష్టికాహారం, న్యూట్రి గార్డెన్ పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. తక్కువ ఖర్చుతో కూడిన ఆహార పదార్థాల్లో ఎన్నో పోషక విలువలు ఉంటాయని అలాంటివి తమ పిల్లలకు ఆహారంగా అందించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారాన్ని తప్పకుండా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు గాయత్రి, యతీశ్వరి, దయావతి, జ్యోత్స్న, సౌజన్య, అంగన్వాడి హెల్పర్ స్వప్న, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గంగభవానికి మాతృ వియోగం

### ఫోన్‌లో పొన్నాల పరామర్శ

**జనగామ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు గంగభవాని మాతృమూర్తి జనగామ మండలం గానుపహాడ్ గ్రామంలో అనారోగ్యంతో చనిపోగా టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య కుటుంబ సభ్యులతో ఫోన్ లో పరామర్శించారు. అలాగే వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లు అర్పించిన వారిలో జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్



చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జనగామ మండల అధ్యక్షుడు కొన్నే మహేందర్ రెడ్డి, చౌడారం ఎం.పి.టి.సి. సలేంద్ర శ్రీనివాస్, గానుపహాడ్ గ్రామ అధ్యక్షుడు ముక్కెర యాదగిరి, జనగామ పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, గానుపహాడ్ ఉప సర్పంచ్ రవీందర్, మైనార్టీ సెల్ జనగామ మండల అధ్యక్షుడు యండి యాసిన్, జనగామ మండల ఎస్.టి.సెల్ అధ్యక్షుడు ఆనంద్ బాండ సిద్ధప్ప, అశోక్, గుర్రం సుధాకర్, బాబుర్ సత్తయ్య ఉన్నారు.

## పిట్టల సతీష్‌ను సత్కరించిన కాంగ్రెస్ పార్టీ

**జనగామ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):** జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనగామ నియోజకవర్గ సోషల్



మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, జనగామ పట్టణ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (పోపా) జనగామ పట్టణ పోపా అధికార ప్రతినిధి, జాయింట్ సెక్రటరీ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరుపున శాలువతో సత్కరించారు. ఈకార్యక్రమంలో జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, జనగామ మండల అధ్యక్షుడు కొన్నే మహేందర్ రెడ్డి,ఓబీసీ సెల్ రాష్ట్ర కో కోఆర్డినేటర్ కర్రె రాజశేఖర్, చౌడారం ఎం.పి.టి.సి సలేంద్ర శ్రీనివాస్, మరిగడి గ్రామ అధ్యక్షుడు వట్నాల రామకృష్ణ, మల్లేశ్, జయ మల్లేశం, సుల్తాన్ గోవింద రెడ్డి, దేవర సత్తయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

## బస్సు కోసం రోడ్డెక్కిన బాలికలు

### దిగొచ్చిన ఆర్.టి.సి. అధికారులు

**జనగామ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):** జనగామ జిల్లా శామీర్ పేట గ్రామంలోని ఎస్.టి బాలికల వసతి గృహం వద్ద బస్సులు ఆపక పోవడంతో బాలికలు ఆగ్రహంతో రోడ్డెక్కి సుమారు గంటపాటు రాస్తారోకో నిర్వహించారు. ఈ ధర్నాకు జెఎసి, నాయకులు, డిజివిపి



నాయకులు, ఎస్.ఎఫ్.ఐ, టిజిఎస్ సంఘాల నాయకులు మద్దతు తెలిపి రోడ్డుపై బైఠాయించారు. 10 కి.మీ. మేర వాహనాలు ఆగిపోయాయి. ఆర్.టి.సి. డిపో మేనేజర్ వచ్చే వరకు రాస్తా రోకో ఆపేదిలేదని నినాదాలు ఇవ్వడంతో ఎస్.ఐ. శ్రీనివాస్ సంఘటన స్థలానికి వచ్చి డిపో అధికారులను పిలిపించి చర్చలు జరపారు. అధికారులు శామీర్ పేట గ్రామ ఎస్.టి. బాలికల వసతి గృహం వద్దకి ప్రత్యేక బస్సు వేయుటకు అంగీకరించడంతో నాయకులు రాస్తారోకో విరమించారు. ఈ కార్యక్రమంలో జెఎసి కన్వీనర్ మంగళంపల్లి రాజు, టిజివిపి జిల్లా అధ్యక్షుడు గన్ను కార్తీక్, బి.సి. ఐక్య వేదిక కన్వీనర్ ఆసర్లా సుభాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగ కౌశిక్, పట్టణ అధ్యక్షుడు వెంపటి అజయ్, ఎస్ఎఫ్ఐ అనిల్ చౌహాన్, అంకిత పాల్గొన్నారు.

# దేశ సమస్యలపై రాహుల్ నిత్యం చర్చించాలి!

రాహుల్ తన పాదయాత్ర ద్వారా కేవలం సమస్యలు తెలుసుకోవడమే కాదు...వాటిని ఎలా పరిష్కరించ బోతున్నారో కూడా ప్రజలకు చెప్పగలగాలి. అలాగే ప్రస్తుతం మోడీ ద్వారా ప్రజలు పడుతున్న ఇబ్బందుల ను చర్చించి వాటికి కాంగ్రెస్ ఎలా పరిష్కారం చూపగలదో చెప్పాలి. కేవలం సమస్యలను ప్రస్తావిస్తూ విమర్శలు చేయడం కాకుండా సత్తా ఉన్న నేతగా సమస్యల పరిష్కారం కు తనవద్ద ఉన్న మంత్రాన్ని ఉపదేశించాలి. జిఎస్టీ, పెట్రో ధరలు, గ్యాస్ ధరలు, ద్రవ్యోల్బణం, బ్యాంకు లకు అప్పుల ఎగవేత, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, నిత్యవసర వస్తువుల ధరలపై ప్రజలతో చర్చించాలి. వారినుంచి అభిప్రాయాలు తీసుకోవాలి. అలా వచ్చిన అభిప్రాయాలను పరిగణించి ఎక్కడికక్కడే సమాధానాలు సిద్ధం చేసుకోవాలి. అప్పుడే రాహుల్ సమర్థ నాయకుడిగా ప్రజల్లో గుర్తింపును తెచ్చుకోగలరు. ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నిర్ణయం తీసుకుని, పార్టీని బలోపేతం చేయడంతో పాటు, కార్యకర్తల్లో భరోసా నింపే ప్రయత్నం మొదలు పెట్టింది. ఈ క్రమంలో రాహుల్‌గాంధీ చేపట్టిన కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు యాత్ర పార్టీలో నూతనోత్తేజాన్ని నింపుతోంది. యాత్ర ప్రారంభం అయిన వారం రోజుల తీరు పరిశీలిస్తే గుణాత్మక మార్పు కనిపిస్తోంది. ఈ వారం రోజుల్లో రాహుల్ ఆధ్వర్యంలో భారతదేశ యాత్రకు అటు తమిళనాడు, ఇటు కేరళ రాష్ట్రంలోనూ ప్రజల్లో కొంత కదలిక వచ్చింది. పార్టీ శ్రేణుల్లో కూడా ఆశాజనకమైన మార్పు వస్తోంది. రాహుల్ గాంధీ తన రాజకీయ జీవితంలో గత దశాబ్దమున్నర కాలంగా అప్పుడప్పుడూ మెరుపు యాత్రలు, విహార యాత్రలు చెయ్యడం తప్పించి నేరుగా ప్రజలతో నడిచింది లేదు. ఇప్పుడు కన్యాకుమారి నుండి కాశ్మీర్ దాకా 12 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లో స్పృశిస్తూ ఐదునెలల పాటు, 3500 కిలోమీటర్ల పాదయాత్రకు బయలుదేరడం రాజకీయంగా సంచలనమే. దీనికితోడు ఇప్పుడున్న నేతలను తీసుకుంటే వారిలో రాహుల మాత్రమే యువనేతగా గుర్తించాలి. ఈ క్రమంలో ఆయన దూకుడు కూడా ప్రదర్శిస్తే పార్టీకి మంచి అవకాశం తీసుకుని రాగలరన్న భావన వ్యక్తం అవుతోంది. యాత్ర ద్వారా ప్రజల సమస్యలేమిటో ప్రత్యక్షంగా తెలుసుకోగలుగు తున్నారు. వాటిపై ఒక రాజకీయ పార్టీగా ఎలా స్పందించాలి, తాము చూపించే పరిష్కార మార్గాలేమిటి అన్నవి ఎంచుకోవడం కూడా అవసరం. అలాగే దేశం ఎదుర్కొం టున్న అనేకానేక సమస్యలను ప్రస్తావిస్తూ...రోజు వాటిని ప్రజలతో చర్చిస్తూ సాగితే మరింత మంచి ఫలితం రాగలదు. వాటిని ప్రజలెంత వరకూ నమ్మారు, ఎంత మేరకు ఆమోదించారు అన్న వాటిపై ఆ పార్టీ భవిష్యత్ ఆధారపడి ఉంది. ప్రజలు పూర్తి విశ్వాసం కనపర్చినా వాటిని ఓట్ల పవర్‌గా మార్చుకోవడం, అలా మార్చుకోగల పటిష్ఠమైన పార్టీ నిర్మాణం చేసుకోవడం అవసరం. ఏదైనా ప్రజలకు చేరువ కావడం ప్రాథమిక అంశం కాబట్టి ఆ దిశగా ఆ పార్టీ చేస్తున్న ఈ బృహత్ ప్రయత్నాన్ని అభినందించాల్సిందే. ఎందుకంటే ఆ పార్టీ బలపడడం ఆ పార్టీకే సంబంధించిన వ్యవహారం కాదు. దేశానికి కూడా మేలు చేసే కార్యక్రమం. రాష్ట్రాల వారీగా బలమైన ప్రాంతీయ పార్టీలు ఎక్కువగానే ఉన్నా, జాతీయ స్థాయిలో బీజేపీకి సవాల్ చేసే స్థాయిలో ఆ పార్టీలు లేవు. దేశానికి బలమైన స్థిరమైన అధికార పక్షం ఎంత అవసరమో, బలమైన ప్రతిపక్షం కూడా అంతే అవసరం. ఒకప్పుడు తిరుగులేని కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఎక్కడా తిరగలేని పార్టీగా మిగిలింది. ప్రజల నుండి దూరమై,



నాయకత్వలేమితో కనుమరుగయ్యే స్థితికి చేరుకుంది. అయినా దేశ వ్యాప్తంగా ఆ పార్టీ ఎంతోకొంత గుర్తింపుని కలిగే ఉంది. కాబట్టి ఆ పార్టీ బలపడితే జాతీయ స్థాయిలో బిజెపికి దీటైన ప్రత్యామ్నాయం కాగలదు. ఆరోగ్యకర ప్రజాస్వామ్యానికి గట్టి విపక్షం కూడా ఎంతో అవసరం. కాంగ్రెస్ బలపడి తేనే ప్రాంతీయ పార్టీలు కూడా కలసి ముందుకు రాగలవు. రాహుల్ తన యాత్ర ద్వారా ఈ మార్పు ను తీసుకుని రాగలిగితే బిజెపికి సవాల్ విసిరే అవకాశం కూడా వస్తుంది. ఏడు పదుల వయసులో ఉన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ యువతరంతో చెట్టాపట్టాలేసు కుని వారికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అలాంటిది ఐదు పదుల వయసులో ఉన్న రాహుల్‌గాంధీ యువతరంను ఆకర్శించేలా ప్రణాళికుల సిద్ధం చేసుకోవాలి. యువతకు భవిష్యత్ ఎలా ఉండాలో నిర్దేశించాలి. ఇప్పుడున్న పరిస్థితులను రాహుల్‌గాంధీ సవాలుగా తీసుకోగలిగితే కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు గురించి దిగులు చెందాల్సిన అవసరం ఉండదు. సంక్షోభాన్ని అవకాశంగా తీసుకోగలిగిన సామర్థ్యం ఉన్నప్పుడే రాహుల్‌గాంధీ నాయకత్వంపై పార్టీ నాయకులకే కాదు, ప్రజలకు కూడా నమ్మకం ఏర్పడుతుంది. ప్రస్తుతం రాజకీయాలకు నిర్వచనం మారిపోయింది. అధికారమే కేంద్ర బిందువుగా రాజకీయాలు సాగుతున్నాయి. పార్టీ సిద్ధాంతాలకు, విధేయతలకు ఇప్పుడు చోటు లేదు. అధికారం ఎటు ఉంటే నేతలు అటు దూకుతున్నారు. అదే సిద్ధాంతంగా ప్రచారం చేస్తారు. సమీప భవిష్యత్తు లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉండి ఉంటే ఆజాద్,సిబల్ లాంటి వారు పార్టీకి రాజీనామా చేసేవారు కాదు. ఈ అవకాశాన్ని తీసుకుని ఇప్పుడు రాహుల్ బలమైన ప్రతిపక్షంగా ఎదిగేందుకు కృషి చేస్తే ప్రాంతీయ పార్టీలు మళ్లీ కాంగ్రెస్ నీడన చేరుతాయి. అలా చేరాలంటే దేశ ప్రజలకు బలమైన హామీ ఇవ్వాలి. ఎనిమిదేళ్ల మోడీ పాలనా వైఫల్యాలను, గత పదేళ్లయూపిఏ వైఫల్యాలను విశ్లేషిస్తూ ...ఎలాంటి ఆచరణ యోగ్యమైన విధానాలతో ముందుకు పోతున్నామో రాహుల్ ప్రజలకు వివరించగలగాలి. 2014 వరకు కేంద్ర మంత్రులుగా దర్జా అనుభవించినవాళ్లు కాంగ్రెస్ అధికారం కోల్పోగానే వేరే పార్టీల్లోకి దూకేశా రు. రాజకీయాలలో పొటుచేసుకుంటున్న మార్పులను అవగాహన చేసుకొని తదనుగుణంగా ఎత్తుగడలు వేస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ప్రజలను మాత్రమే నమ్ముకొంటూ వ్యూహాత్మకంగా ముందు కు సాగాలి. అలాగే మోడీ విధానాల ద్వారా ఇక్కట్ల పాలవుతున్న ప్రజల భావాలను అర్థం చేసుకుని వాటిని ఎలా కాంగ్రెస్ పరిష్కరించగలదో చెప్పగలగాలి. కేవలం సమస్యలు చెప్తూ పోతే కాలయాపన, కంఠశోష తప్ప మరోటి ఉండదు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏం చేయగలదో ఈ పాదయాత్ర ద్వారానే ప్రచారం చేయాలి. కేవలం సమస్యలు తెసుకోవడానికే పాదయాత్ర కాదు..సమస్యలను పరిష్కరించే సత్తా ఉందని రుజువు చేసుకునే ప్రయత్నం ఇప్పటి నుంచే రాహుల్ చేయాలి. యాత్ర ద్వారా నిత్యం ప్రజలు చర్చించు కునేలా చేయాలి. బిజెపి కూడా రాహుల్ యాత్రను లైట్‌గా తీసుకోకుండా జాగ్రత్తగా గమనించేలా చేయాలి. అప్రమత్తం చేసేలా చేయాలి. భయపడేలా చేయాలి. రాహుల్ ఏదో చేయబోతున్నారన్న భయాన్ని కలిగిం చాలి. అప్పుడే మోడీ తప్పుడు నిర్ణయాలు తీసుకోకుండా కట్టడిచేసిన వాడిగా రాహుల్‌కు పేరు రాగలదు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## యుద్ధం వద్దు- స్నేహం ముద్దు

సుగంధ పుర రాజ్యాన్ని ధర్మపాలుడు పాలిస్తు న్నాడు. అతని పాలనలో రాజ్యంలో ఏ సమస్యలు ఉండేవి కావు. అయితే ప్రక్కన ఉన్న సమీర రాజ్యంతో ఇటీవలే సమస్యలు వచ్చాయి. సమీర రాజ్యాధిపతి కేతవర్మ బలాఢ్యుడు. విపరీతమైన సైన్యం ఉంది. అయితే సుశిక్షితు లైన ధర్మపాలుడి సైన్యం ముందు అది ఎప్పటికీ విజయం సాధించలేదు. గతంలో ఓ సారి



సుగంధ రాజ్యాన్ని ఆక్రమించబోయి భంగ పడ్డాడు కేతవర్మ. అప్పటి నుండి సుగంధ పుర రాజ్యం వైపు కన్నెత్తి చూడలేదు. ఇప్పుడు మళ్ళీ సుగంధ రాజ్యానికి, సమీర రాజ్యానికి సరి పోవడం లేదు. ఈ రాజ్యాల మధ్య వైరం నదీ జలాల విషయంలో వచ్చింది. గతంలో పాలిం చిన రెండు రాజ్యాల అధిపతులు ఒక ఒప్పందం ప్రకారం జలాలను పంచుకున్నాయి. అదే నేటికీ కొనసాగుతోంది. ఈ యేడు మధ్య నుంచి జలాలు సుగంధ రాజ్యానికి రావాల్సి ఉండగా కేతవర్మ అందుకు సమ్మతించక " నది పుట్టింది మా రాజ్యంలో హక్కు మాకే ఉంటుంది " అని వితండవాదం చేశాడు. దానికి సుగంధ రాజు "మీ రాజ్యంలో నది పుట్టి ఉండవచ్చు కాని అది మా దేశం గుండా ప్రవహిస్తోంది. ఇప్పుడు వంతు మాది. ఒప్పందానికి తూట్లు పొడిస్తే ఎలా?" అని ధర్మపాలుడు ఓ వర్త మానం పంపాడు. అది చదివి కేతవర్మ విషపు నవ్వు నవ్వి "జలాలు పూర్తిగా మా సొంతం . అందుకు యుద్ధమైనా సరే సిద్ధం" అని వర్త మానం పంపాడు. పంట పొలాలకు నీళ్ళు అందక పోవ డంతో రైతులు ధర్మపాలుడికి మొర పెట్టు కున్నారు. ధర్మపాలుడు ఆలోచించి "సరే యుద్ధమే కానివ్వండి " అని సమరశంఖం పూరించాడు. యుద్ధానికి రెండు రాజ్యాలు సిద్ధమయ్యాయి. ఇది ఇలా ఉండగా అప్పుడే గురుకులం నుంచి విద్య పూర్తి చేసుకుని వచ్చిన సుగంధ, సమీర అనే యువకులు ముందుకు వచ్చారు. ఒకరు ధర్మపాలకుని పక్షం ఉంటే, మరొకరు కేతవర్మ పక్షం ఉన్నారు. వారిద్దరూ ఒకరినొకరు చూసుకొని "రాజా! మా ప్రశ్నలకు సమాధానం ఇచ్చి మీరు యుద్ధం చేయవచ్చు "అన్నారు ఇద్దరు. "సరే " అని ఇరువురు రాజులు తలలూపారు.

ముందుగా కేతవర్మ రాజ్యానికి సంబంధించిన యువకుడు ఇలా అన్నాడు. "నీళ్ళు మా దేశం నుంచి వస్తున్నాయి. అక్కడ ఆనకట్ట కడితే మీకు నీళ్ళు రావు " అన్నాడు. దానికి ధర్మపాలుడి పక్షం యువకుడు " ఆనకట్ట కడితే మీకే నష్టం , కట్ట ఈ వైపుకు మీ రైతుల భూములు ఉన్నాయి ఇది తగదు. నీళ్ళు ప్రకృతి ప్రసాదించిన వరం. ఇవి అందరికీ అవసరం. మీరు నీళ్ళు ఇవ్వకుండా ఆపేస్తే దుర్భిక్షం వస్తుంది. రెండు రాజ్యాలు తీవ్ర సంక్షోభంలో పడతాయి. ప్రజలు నష్ట పోతారు. ఫలితంగా అస్థిరత ఏర్పడుతుంది. పాలకుల పై ప్రజలు తిరగబడతారు. అంతా అల్లకల్లోలం అవుతుంది" అన్నాడు. దానికి కేతవర్మ ఆలోచనలో పడ్డాడు. ధర్మపాలుడి రాజ్యంలో యువకుడు ఆ విధంగా విడమర్చి చెప్పేంత వరకు పరిస్థితి కేతవర్మకు అర్థం కాలేదు. నిజమే రాజ్యాలు అస్థిరతకు గురవుతాయి అనుకుని ఆ యువకుడిని పిలిపించుకుని "నిజంగా నా కళ్ళు తెరిపించావు "అన్నాడు. "యుద్ధం చాలా ప్రమాదకరం " అన్నాడు కేతవర్మ రాజ్యం యువకుడు.

"అవును " అన్నారు ధర్మపాలుడు ,కేతవర్మ. ఇద్దరు యువకులు ఏకమై "ఇప్పుడు మీరు కత్తులు దుయ్యక చేతులు కలపండి. యుద్ధం వద్దు, స్నేహం ముద్దు అని ముందడుగు వేయండి "అని ఇద్దరు రాజుల చేతులు కలిపారు.

**- కనుమ ఎల్లారెడ్డి, 93915 23027**

## ఇంజినీర్లకు స్ఫూర్తి ప్రదాత మోక్షగుండం

### సెప్టెంబర్ 15... విశ్వేశ్వరయ్య జన్మదినం... ఇంజనీర్ల దినోత్సవం

నేడు మన దేశం సుభిక్షంగా పంట, పొలాలతో... వరద ముంపులేని ప్రాంతాలతో తులతూగడానికి కారణం ఓ మహామనిషి కృషి. ఊళ్లకు ఊళ్లనే తన గర్భంలో కలిపేసుకునే ఉగ్ర గంగను ఆపిన మహా శక్తివంతు డాయన. ఏడుకొండల వాడా... ఎక్కడున్నావయ్యా.. అంటూ అలసిసొలసిన భక్తునికి వేంకటేశుని పాదాల చెంతకు వెళ్లే అతి తేలికైన దారిని చూపించిన మహామేధావి. ఆయనే సుప్రసిద్ధ ఇంజనీర్, పండితుడు, ప్రముఖ అధికారి, మోక్షగుండం విశ్వేశ్వరయ్య. మూడు దశాబ్దాల క్రితం మోక్షగుండం నుంచి ఆయన కుటుంబీకులు మైసూరుకు వలస పోయినా, వారి జన్మస్థలి నామధేయ మైన మోక్షగుండం మాత్రం వారి వెన్నంటే వెళ్లి, మోక్షగుండం వారి ఇంటిపేరు అయింది. మోక్షగుండం గౌరవార్థం, ఆయన పుట్టిన రోజుని ఇంజనీర్ల దినోత్సవముగా జరుపుతారు. మోక్ష గుండం విశ్వేశ్వరయ్య (సెప్టెంబర్ 15, 1861 ు ఏప్రిల్ 12, 1962), గొప్ప ఇంజనీరు, పండితుడు, రాజనీతిజ్ఞుడు. 1912 నుండి 1919 వరకు మైసూర్ దివాన్ గా పనిచేశారు. 1955లో ఆయనకు భారత దేశపు అత్యున్నత పురస్కారమైన "భారతరత్న" లభించింది. ప్రజలకు చేసిన సేవలకు గాను బ్రిటిష్ ప్రభుత్వం తరపున "ఐదవ కింగ్ జార్జి నైట్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్" బిరుదునిచ్చి సత్కరించారు.

విశ్వేశ్వరయ్య 1861, సెప్టెంబరు 15న బెంగుళూరు నగరానికి 60 మైళ్ళ దూరంలోగల చిక్క బళ్ళాపూర్ తాలూకా, ముద్దెన హళ్ళి అనే గ్రామంలో జన్మించాడు. అతను తల్లిదండ్రులు మోక్షగుండం శ్రీనివాస శాస్త్రి, వెంకట లక్ష్మమ్మ. వీరి పూర్వీకులు ఆంధ్ర ప్రదేశ్, ప్రకాశం జిల్లా లోని మోక్షగుండం గ్రామానికి చెందిన వారు. మూడు శతాబ్దాల కిందట వారు మైసూరు రాష్ట్రానికి వలస వెళ్ళినా తెలుగు మాట్లాడ గలిగే వారు. ఆయన తండ్రి సంస్కృత పండితుడు, హిందూ ధర్మశాస్త్ర పారంగతుడే కాక ఆయుర్వేద వైద్యుడు కూడా. 12 ఏళ్ల ప్రాయంలో తండ్రిని పోగొట్టుకుని, విశ్వేశ్వరయ్య, తన ప్రాథమిక విద్యను బెంగళూరులోని చిక్కబల్లాపూర్‌లో పూర్తి చేశారు. 1881 సంవత్సరంలో మద్రాసు యూనివర్శిటీ నుంచి బీఏ పట్టా పొందారు. పూనేలోని కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేశారు. తరువాత తన 23వ యేట బొంబాయి ప్రజా పనుల శాఖలో అసిస్టెంట్ ఇంజనీరుగా చేరగా, అనంతరం భారత నీటి పారుదల కమిషను చేర వలసినదిగా ఆహ్వానం వచ్చింది. 1906-1907 మధ్య కాలంలో ఆయనను భారత ప్రభుత్వం యెమెన్ లోని ఆడెన్ కి పంపించి అక్కడి నీటి పారుదల వ్యవస్థనూ, మురికి కాలువల వ్యవస్థను రూపకల్పన చేయమని కోరగా, నిర్దేశించిన పథకం ప్రకారం అక్కడ మంచి ప్రాజెక్టు విజయ వంతంగా పూర్తి చేశారాయన. మైసూర్ చాంబర్ ఆఫ్ కామర్స్, 1917లో బెంగు ళూరులో ప్రభుత్వ ఇంజనీరింగు కాలేజి, మైసూరు విశ్వవిద్యాలయం నెలకొల్పటంలో, తిరుమల తిరుపతి ఘాట్ రోడ్డు ఏర్పాటులో, హైదరాబాదులోని పత్తర్‌గట్టి నిర్మాణానికి డిజైన్లో ప్రధాన పాత్ర ఉంది. దేశంలోనే తొలిసారిగా 1903లో ఆటోమేటిక్ ఫ్లడ్ గేట్ల పద్ధతిని కనుగొన్నారు. ఈ సూత్రం విజయవంతం కావడంతో దేశంలో పలుచోట్ల ఇదే తరహా పద్ధతిని ప్రవేశ పెట్టారు. రిజర్వాయిర్‌లో భారీగా చేరే నీటిని నిలువ వుంచగలిగే సదుపాయంతో పాటు డ్యామ్‌కు ఎటువంటి హాని తల పెట్టకుండా చూడటంలో ఈ ఫ్లడ్ గేట్లు ఎంతగానో ఉపయోగ పడ్డాయి. 1908లో మూసి నదికి వరద రావడంతో హైదరాబాద్ నగరం ప్రమాదంలో చిక్కు కోగా హైదరాబాద్ ను వరద ముప్పు నుంచి రక్షించేందుకు అప్పటి నిజాం నవాబు, విశ్వేశ్వర్యను ఆహ్వానించి పరిష్కారం వెతకాలని కోరటంతో పటిష్టమైన నగర మురుగునీటి పారుదల పథకాన్ని రూపొందించారు. ఆ మూసీపై రిజర్వాయర్ నిర్మాణంలో హైదరాబాద్ నగరానికి వరద ప్రమాదం తప్పింది. విశాఖ పట్నం రేవును సముద్రపు కోత నుండి రక్షించే వ్యవస్థను రూపొం దించడం లోనూ విశ్వేశ్వరయ్య పాత్ర ఉంది.

ఆయన సలహా మేరకే గండిపేట్, హిమాయత్ సాగర్ జంట జలాశయాలను నిర్మించారు. మూసీ నుంచి తరలివచ్చే వరదకు అక్కడే అడ్డుకట్ట పడింది. ఈ జలాశయాల్లో నిల్వచేసిన నీళ్లే హైదరాబాదీల దాహార్తిని తీరుస్తున్నాయి. 1911లో కంపేనియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్ గా నియమితుడయ్యాడు. 1927-1955 వరకు టాటా స్టీల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా సేవలందించారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక 1955లో భారత దేశపు అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రధానం చేశారు. లండన్ లోని ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సివిల్ ఇంజనీర్ గా బెంగుళూరు లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అతనుకు గౌరవ సభ్యత్వం, భారతదేశం లోని ఎనిమిది విశ్వ విద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. నిండు నూరేళ్లు జీవించిన విశ్వేశ్వరయ్య... 1962 ఏప్రిల్ 14న ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయన పేరు మీద భారతదేశ మంతా ఎన్నో విద్యా



సంస్థలున్నాయి. విశ్వేశ్వరయ్యకు విద్యారంగం, ఇంజనీరింగ్ తదితర రంగాలలో విశేషమైన గుర్తింపు లభించింది. ఆయన జన్మశతి సంవత్సరంలో బెంగుళూరులో విశ్వేశ్వరయ్య పారిశ్రామిక, సాంకేతిక ప్రదర్శనశాల నెలకొల్ప బడింది. భారత దేశంలోనే అతిపెద్దదైన కృష్ణా నదిపై నిర్మించిన "కృష్ణరాజ సాగర్" నిర్మాణ సమయంలో ఛీఫ్ ఇంజనీర్‌గా పనిచేశారు. దేశంలో చాలా డ్యామ్‌లు నిర్మించారు. ఆయన స్వస్థలంలో విశ్వేశ్వరయ్య మెమోరియల్ ట్రస్టు వారు ఒక స్మారక చిహ్నాన్ని నిర్మించారు. ఇందులో అతను సాధించిన పతకాలు, బిరుదులు, అతను వాడిన కళ్ళద్దాలు, కప్పులు, వెబ్ స్టర్ డిక్షనరీ, అతను విజిటింగు కార్డును ముద్రించే పరికరం లాంటి వస్తువులు ప్రదర్శనకు ఉంచారు. తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి జాతి గర్వించే ఎన్నో సాంకేతిక కట్టడాలు అందించిన సర్ విశ్వేశ్వరయ్య ప్రతి ఇంజనీర్‌కు స్ఫూర్తిదాత. ఆ స్ఫూర్తి తోనే శాస్త్ర సాంకేతిక, నిర్మాణ, రవాణా రంగాల్లో పురోభివృద్ధి సాధిస్తోంది. ఏడాదికి లక్షల మంది ఇంజనీర్లు తయారవు తున్నారు. ఆయా విభాగాల్లో శిక్షణ ఇవ్వడానికి పలు యూనివర్సిటీలు సేవలు అందిస్తున్నాయి. తల్లి దండ్రులు తమ పిల్లలు వైద్యుడు, ఇంజనీరు కావాలని ఆకాంక్షిస్తున్నారు. ఇంతటి ప్రాచుర్యం కలిగిన ఈ విద్య కోసం పోటీ పడి చదువు తున్నారు. ఇంజనీరింగ్ సీట్ల కోసం విద్యార్థులు అహో రాత్రులు కష్టపడు తున్నారు. ఇంజనీరింగ్ విద్య పూర్తికాక ముందే నేడు స్వ, విదేశీ కంపెనీల క్యాంపస్ ఎంపికల పేరుతో ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నారు. వేల నుంచి లక్షల వరకు వేతనాల చెల్లిస్తున్నారు. గతంలో ఎంతో ఆదరణ చూరగొన్న సివిల్ ఇంజనీరింగ్ ప్రభుత్వ రంగంలో అవినీతిలో కూరుకు పోయిందనే ఆరోపణలున్నాయి. ఇదే ప్రయివేటు సెక్టార్‌లో ప్రతిభలో కూడిన కాసుల గల గలల కొలమానంగా మారింది. ప్రభుత్వ ఆధీనంలో అభివృద్ధిలో భాగంగా వేసిన రోడ్లు, కట్టిన భవనాలు, నిర్మించిన చెరువులు, ప్రాజెక్టులు, వేసిన పైపులైన్లు కూలిపోవడం, తెగిపోవడం, పగిలిపోవడం గమనిస్తూనే ఉన్నాం.


కారణాలు ఏమైనప్పటికీ నాణ్యతకు ప్రతిభ తోడు కాకపోవడమే అని నిపుణులు అంటున్నారు. నాణ్యతకు రాజకీయం, అవినీతి అడ్డుగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఇంజనీరింగ్ రంగ పితా మహులు మోక్షగుండం విశ్వే శ్వరయ్య పుట్టిన రోజున జరు పుకునే ఇంజనీర్స్ డే సంద ర్భంగా సృజనాత్మకమైన వృత్తి నైపుణ్యాలతో పరిమితమైన వనరులతోనే నాణ్యమైన పనులు నిర్వహించి మోక్షగుండం విశ్వేశ్వరయ్య, సర్ ఆర్థర్ కాటన్‌ల వలే ప్రజల మదిలో చిరకాలం నిలిచి పోయేందుకు ప్రతీ ఇంజనీర్ కృషి చేయాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.



**-ఆర్కె సంగనభట్ల**
**9440595494**

## భాష గణితంలా గొప్ప తార్కికతను పెంపొందిస్తుంది

తల్లి భాష అనేది బాగా వస్తే ఇతర భాషలే కాకుండా ఇతరమైన సబ్జెక్టు లు అన్నీ బాగా పట్టుబడుతాయని శాస్త్రవేత్తలు ఇటీవల నిరూపించారు. భాష గణితంలా గొప్ప తార్కికతను పెంపొందిస్తుంది. ఇవాళ రెండు (అక్షరాల ధాతు రూపాల నుండి పుట్టిన మాటలను చూదాం. క్రియకు ముందు రూపం ధాతువు. ఈ రెండు అక్షరాల్లో ముందు ఓ దీర్ఘమైన అక్షరం, తర్వాత'యు' అక్షరం ఉన్నవే పరిశీలిస్తూ వాటినుంచి నామవాచక పదాలు ఎలా వచ్చాయో గమనిద్దాం:




1.కాయు...కాత(ఎన్ని కాతలు కాసింది ఈ చెట్టు?)
2.కూయు..కూత(రైలుకూత,కోయిల కూత)
3.కోయు..కోత(వరి కోతలు,ఊచ కోత,కత్తి కోత)
4.చేయు...చేత(ఇలాంటి రాతల కన్న చేతలు మిన్న)
5.తీయు..తీత(కలుపుతీత,వెలికితీత)
6.పూయు..పూత(చెట్టు పూతకొచ్చింది)
7పోయు..పోత(కుండపోత,పెట్టు పోతలు)
8.నేయు..నేత(చేనేత)
9.గీయు..గీత(గీత కార్మికులు, గీతలు గీయటం)
10.గూయు..గూత(గూత పట్టుడు కబడ్డీలో)
11.మూయు..మూత(గిన్నెల మూతలు)
13.మేయు..మేత(లీడర్ల మేత గోదలమేత కన్నమిన్న
14.మోయు..మోత(మోతకోలు బరువైంది బతుకు)
15.రాయు..రాత(బ్రహ్మ రాత అనేదేదీ వుండదు)
16.రోయు..రోత(రాజకీయాలు రోత పుట్టిస్తున్నాయి)

ఇప్పుడు దీర్ఘాక్షరం,చివర'దు'వున్నవి ఆలోచించండి.

ఆడు..ఆట,పాడు..పాట ఇలా. నిజం..ఇదో సరదా ఆట.ఆడుకోండి హాయిగా

**- డా. నలిమెల భాస్కర్, 09-08-2022**

## బిజెపి,టీఆర్‌ఎస్‌ల మధ్య ఫ్లెక్సీల వార్

### మెట్రో పిల్లర్లను ముందే బుక్ చేసుకున్న టిఆర్ఎస్

**హైదరాబాద్,సెప్టెంబర్14:** మరోసారి బీజేపీ, టీఆర్ఎస్ మధ్య ఫ్లెక్సీ వార్ నడుస్తోంది. పెరేడ్ గ్రౌండ్స్‌లో బీజేపీ సభకు ప్రచారంపై టీఆర్ఎస్ ప్రకటనల ఎఫెక్ట్ పడింది. ప్రకటనల కోసం ముందస్తుగా మెట్రో పిల్లర్లను టీఆర్ఎస్ పార్టీ బుక్ చేసుకుంది. హైదరాబాద్‌లో బీజేపీ అడ్వర్‌టైజ్‌మెంట్స్‌కు తావు లేకుండా టీఆర్ఎస్ ముందస్తుగా ప్లాన్ చేసింది. ఏజెన్సీలతో వారం రోజులు ముందుగానే ఒప్పందం చేసుకుంది. 2100లకు పైగా మెట్రో పిల్లర్లపై ప్రభుత్వ సంక్షేమ పథకాలతో టీఆర్ఎస్ ప్రచారం నిర్వహించనుంది. సిటీలో వెయ్యికి పైగా బస్టాప్‌లపై టీఆర్ఎస్ ప్రకటనలతో నింపేసింది. మెట్రో పిల్లర్ల(ప।బిసనీ ÷ఔత్తి÷÷జీసబ)పై ఫ్లెక్సీలకు అనుమతులు లేకపోవడంతో వాల్ పోస్టర్లతో బీజేపీ ప్రచారం నిర్వహిస్తోంది. కేంద్రం నిర్వహిస్తోన్న విమోచన వేడుకల కోసం పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో బీజేపీ వాల్ స్టికర్స్ అంటించింది. తొలగించడానికి వీలులేని వాల్ డిజిటల్ స్టికర్స్‌ను బీజేపీ ఏర్పాటు చేసింది. బీజేపీ డిజిటల్ వాల్ స్టికర్స్‌కు అనుమతి లేదంటూ మెట్రో సిబ్బంది వాటిపై పెయింటింగ్ వేసింది.




## కేజీ టు పీజీ ఉచిత విద్యను అందించడమే లక్ష్యం

**రంగారెడ్డి,సెప్టెంబర్ 14:** కేజీ టు పీజీ ఉచిత విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో రూ. కోటి 35 లక్షల నిధులతో నిర్మించిన అదనపు గదులను, వసతి గృహాన్ని మంత్రి సబిత ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ విద్యారంగంలో అనేక మార్పులు తీసుకొచ్చారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పెద్ద ఎత్తున గురుకులాలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రం ఏర్పడక ముందు రాష్ట్రవ్యాప్తంగా 400 కాలేజీలు ఉండేవని, కానీ కేసీఆర్ సీఎం అయ్యాక ఈ ఎనిమిదేండ్లలో 1150 గురుకులాలను కాలేజీలుగా మార్చామని పేర్కొన్నారు. అందులో 5 పీజీ, 80 డిగ్రీ, 2 లా కాలేజీలు ఉన్నాయన్న మంత్రి... మొత్తం 53 డిగ్రీ కాలేజీలు కేవలం అమ్మాయిల కోసమే ఏర్పాటు చేశామని వెల్లడించారు. దీంతో పాటు విదేశాలలో చదువుకోవడానికి ఓవర్సీస్ స్కాలర్షిప్ కింద రూ. 20 లక్షలు ఇస్తున్నామని చెప్పారు. గురుకుల్లాలో చదువుకుంటున్న ప్రతి విద్యార్థిపై ఏడాదికి లక్షా 25 వేల రూపాయలు ఖర్చు పెడుతున్నామని తెలిపారు. గురుకులాల్లో విద్యార్థు లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన విద్యతోపాటు భోజన వసతులు కూడా ఏర్పాటు చేశామన్నారు. అయితే అప్పుడప్పుడు కొన్ని ఫుడ్ పాయిజన్ ఘటనలు జరగడం దురదృష్టకరమని, గురుకులాలు, హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సబిత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వాణీ దేవి, జడ్పీ చైర్మన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్ము కాశ్మీర్‌లో ఘోరప్రమాదం

## బస్సు లోయలో పడ్డ ఘటనలో 11మంది మృతి

## తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్రపతి,గవర్నర్

**శ్రీనగర్,సెప్టెంబర్14:** జమ్ము కశ్మీర్ పూంఛ్ జిల్లాలో జరిగిన ఘోర ప్రమాదంలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది గాయపడ్డారు. పూంఛ్ జిల్లాలోని సాజియాన్ ప్రాంతంలో మినీ బస్సు లోయలో పడిపోయింది. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది గాయపడ్డారు. క్షతగాత్రులను మండీలోని ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలికి చేరుకున్న సైన్యం.. వెంటనే సహాయ చర్యలు చేపట్టింది. బస్సులో 36 మంది ప్రయాణిస్తున్నారు. పూంఛ్ నుంచి గాలి మైదాన్‌కు బస్సు వెళ్తున్నట్లు అధికారులు తెలిపారు. సరిహద్దు ప్రాంతమైన సాజియాన్‌లోని బ్రారీ నాలాకు రాగానే బస్సు ప్రమాదానికి గురైనట్లు చెప్పారు. పోలీసులు, ఆర్మీ, గ్రామస్థులతో కూడిన బృందం సంయుక్తంగా సహాయక చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. ప్రాణనష్టం జరగడం బాధాకరమని చెప్పారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తున్నట్లు ట్వీట్ చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ఘటనపై రాష్ట్రపతి, జమ్ము కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ విచారం వ్యక్తం చేశారు. మరోవైపు, యూపీలో జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా.. కర్ణాటకలో ఆటో బోల్తా పడి ముగ్గురు దుర్మరణం చెందారు.






# విధానపరమైన విమర్శలనే చేశా: షర్మిల

**మహబూబ్‌నగర్,సెప్టెంబర్14:** తమను వ్యక్తిగతంగా దూషిస్తున్నారని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డికి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారని వైఎస్సార్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల పేర్కొన్నారు. విధానపరంగా విమర్శించానని.. ప్రజల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ తోనే తన ప్రసంగాలు కొనసాగాయన్నారు. సీఎం కేసీఆర్ పై ఎన్నో విమర్శలు చేశానని షర్మిల పేర్కొన్నారు. ముఖ్యమంత్రిపై విమర్శలు చేస్తే గమ్మున ఉన్న ఎమ్మెల్యేలు.. తమపై విమర్శలు వస్తేనే స్పందిస్తారా..? అని షర్మిల నిలదీశారు. సీఎంను విమర్శిస్తే వీరికి ఓకేనా..? అని ప్రశ్నించారు. స్పీకర్ తనపై ఎలాంటి చర్యలు తీసుకోరని విశ్వసిస్తున్నానన్నారు. మంత్రి నిరంజన్ రెడ్డి చాలా దారుణంగా ప్రవర్తించాడని.. అందుకే అంతటి విమర్శలు చేసినట్టు తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై స్థానిక నేతలకు చిత్తశుద్ధి లేదని.. అందుకే ఇంతటి కాలయాపన అని షర్మిల విమర్శించారు.

## లిఫ్ట్ కూలి ఏడుగురు కూలీల దుర్మరణం

**అహ్మదాబాద్,సెప్టెంబర్14:** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదం జరిగింది. అహ్మదాబాద్‌లోని గుజరాత్ యూనివర్సిటీ సమీపంలో నిర్మాణంలో ఉన్న బిల్డింగ్‌లో లిఫ్ట్ కూలిపోయింది. దీంతో ఏడుగురు కూలీలు దుర్మారణం చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించారు. ప్రమాద సమయంలో లిఫ్ట్‌లో ఎనిమిది మంది ఉన్నారని తెలిపారు. ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

# తెలంగాణ ప్రాభవం చాటేలా వజ్రోత్సవాలు

## అధికారులతో సమీక్షించిన మంత్రి వేముల

**నిజామాబాద్,సెప్టెంబర్ 14:** తెలంగాణ రాష్ట్ర ప్రాధాన్యతను చాటిచెప్పేలా జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలను అట్టహాసంగా నిర్వహించాలని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం మంత్రి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, ప్రభుత్వం ఆశించిన దానికంటే మరింత విస్తృత స్థాయిలో నిర్దేశిత కార్యక్రమాలను నిర్వహించి వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేయాలన్నారు. దేశానికి 1947 ఆగస్టు 15 వ తేదీన స్వాతంత్ర్యం సిద్ధించగా.. తెలంగాణ ప్రాంతం మాత్రం 1948 సెప్టెంబర్ 17 న రాచరిక పాలన నుంచి ప్రజాస్వామిక



కలెక్టర్ సి.నారాయణరెడ్డి, పోలీస్ కమిషనర్ కేఆర్. నాగరాజులతో కలిసి తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష జరిపారు. ఈ నెల 16 నుంచి ప్రారంభం కానున్న వజ్రోత్సవా లకు సంబంధించి చేపట్టిన పనులపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పండగ వాతావరణంలో తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచిం చారు. తెలంగాణ ప్రాధాన్యతను చాటేలా పెద్ద ఎత్తున ఈ ఉత్సవాలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పిం చిందని అన్నారు. ప్రతి అంశాన్ని ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని, పాలనలోకి వచ్చిందన్నారు. ఇది జరిగి 75 సంవత్స రాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రాంత ఔన్నత్యాన్ని చాటిచెప్పేలా పెద్ద ఎత్తున తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. ఏడాది పొడుగునా ఈ ఉత్సవాలు కొనసాగనుండగా, సెప్టెంబర్ 16 , 17 ,18 తేదీలలో వజ్రోత్సవ వేడుకల ప్రారంభోత్సవ కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహిస్తామన్నారు.

యువత, మహిళలు, విద్యార్థులు, రైతులు అన్ని వర్గాల ప్రజలు ఈ ఉత్సవాల్లో పాల్గొని మనమంతా భారతీయులం అనే స్ఫూర్తిని చాటాలని మంత్రి ప్రశాంత్ రెడ్డి పిలుపునిచ్చారు.



# పోడు భూముల సమస్య శాశ్వత పరిష్కారం

## అటవీ సరిహద్దుల నిర్ధారణకు నిర్ణయం

## మంత్రి ఇంద్రకరణ్ అధ్యక్షతన సమావేశంలో చర్చ

**హైదరాబాద్,సెప్టెంబర్ 14:** రాష్ట్ర వ్యాప్తంగా పోడు భూముల సమస్య శాశ్వత పరిష్కారంతో పాటు అటవీ సంపద సంరక్షణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకెళ్తున్నదని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. పోడు వ్యవసాయం చేసుకుంటున్న పోడు వ్యవసాయదారులకు సమస్యలపై శాశ్వత పరిష్కారంతో పాటు భవిష్యత్తులో అటవీ సంపద అన్యాక్రాంతం కాకుండా చేపట్టే సంరక్షణ చర్యలపై బుధవారం అరణ్య భవన్‌లో జిల్లాస్థాయి కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్‌గా మంత్రి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. జిల్లా, మండలం, గ్రామపంచాయతీ స్థాయిలో కమిటీ ఏర్పాటు, కమిటీల బాధ్యత క్షేత్రస్థాయిలో పోడు భూముల పరిశీలన, అడవులను సంరక్షించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి సమావేశంలో మంత్రి చర్చించారు. అడవులను రక్షించడానికి, అటవీ సరిహద్దులను నిర్దిష్టంగా గుర్తించి భవిష్యత్‌లో అటవీ భూమి ఆక్రమణలకు గురికాకుండా ఉండేందుకు పలు సూచనలు చేశారు. పోడు సమస్య జిల్లా స్థాయిలో పరిష్కారానికి అందుబాటులో ఉన్న అవకాశాలు, వనరులను ఉపయోగించుకోవడం, తదితర అంశాల గురించి మంత్రి వివరించి సందేహాలను నివృత్తి చేశారు. రాజకీయాల కతీతంగా, పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని ఎమ్మెల్యేలకు సూచించారు. సీఎం కేసీఆర్ లక్ష్యాలక అనుగుణంగా పని చేయాలన్నారు. సమావేశంలో అటవీ శాఖ స్పెషల్ సీఎస్ శాంతికుమారి, పీసీసీఫ్ ఆర్.ఎం.డొబ్రియల్, ఎమ్మెల్యేలు జోగు రామన్న, కోనేరు కోనప్ప, విఠల్ రెడ్డి, రేఖా శ్యానాయక్, దివాకర్ రావు, ఆత్రం సక్కు, రాథోడ్ బాపురావు, దుర్గం చిన్నయ్య, ఎమ్మెల్సీ దండే విఠల్, పీసీసీఎఫ్ (ప్రొడక్షన్) ఎం.సీ ప్గ్గ÷యిన్, తదితరులు పాల్గొన్నారు.

# విమోచన వజ్రోత్సవ వేడుకలకు అమిత్ షా

**హైదరాబాద్,సెప్టెంబర్14:** సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన వజ్రోత్సవ వేడుకలకు కేంద్రహోం మంత్రి అమిత్ షా హాజరుకానున్నారు. ఈనెల 16, 17 తేదీల్లో అమిత్ షా హైదరాబాద్ పర్యటించనున్నారు. 16న అమిత్ షా హైదరాబాద్‌కు చేరుకుంటారు. 17న ఉదయం 8 గంటలకు పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. ఇందుకోసం రాష్ట్ర బీజేపీ నేతలు భారీ ఎత్తున జనసమీకరణ చేస్తున్నారు. కాగా 16వతేదీ సాయంత్రం కృష్ణంరాజు కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు. ఈ సందర్భంగా నటుడు ప్రభాస్‌తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. ఇటీవల మునుగోడు పర్యటన సందర్భంగా హైదరాబాద్‌లో జూనియర్ ఎన్టీఆర్‌తో అమిత్ షా ప్రత్యేకంగా భేటీ అయిన విషయం తెలిసిందే.

# సాయుధ పోరాటానికి బిజెపికి ఏమి సంబంధం

## నిలదీసిన మంత్రి కొప్పుల ఈశ్వర్

**హైదరాబాద్,సెప్టెంబర్14:** సెప్టెంబర్ 17న రాష్ట్రంలో రాజకీయాలు చేయడానికి కొంత మంది కేంద్రమంత్రులు వస్తున్నారని... తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి బీజేపీకి ఏం సంబంధమో



చెప్పాలని మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రశ్నించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... రాజకీయ పరమైన అంశాలపై ఉన్న శ్రద్ధ రాష్ట్ర ప్రజలపై బీజేపీ నేతలకు కేంద్ర ప్రభుత్వానికి లేదని విమర్శించారు. రాష్ట్రంలో దళిత బంధుకు డబ్బులు లేవని వస్తున్న ఆరోపణలు అవాస్తవమన్నారు. అనుమానం ఉంటే నియోజక వర్గానికి వెళ్లి తెలుసుకోవచ్చని అన్నారు. పూర్తి స్థాయిలో లబ్ధి దారులకు అందరికీ దళిత బంధు అందిస్తామని స్పష్టం చేశారు. అంబేద్కర్ జయంతి, వర్ధంతి వేడుకలకు సీఎం హాజరు కాకపోవడంపై ప్రతి పక్షాల విమర్శలు అర్థం లేనివని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.

## వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

### పార్టీ ప్రతినిధులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్

**వనపర్తి,సెప్టెంబర్14:** తెలంగాణ వజ్రోత్సవ సంబురాలను విజయవంతం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. తెలంగాణ వజ్రోత్సవ వేడుకలపై పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలతో బుధవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఈనె 16వ తేదీ ఉదయం జిల్లాలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుంచి మెడికల్ కళాశాల వరకు ర్యాలీ.. అనంతరం మధ్యాహ్న భోజనం ఉంటుందన్నారు.ఈ ర్యాలీకి పెద్దఎత్తున యువత, ప్రజలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. 17వ తేదీన కలెక్టరేట్ లో జాతీయజెండా ఆవిష్కరణ 18న కవి సమ్మేళనాలు ఉంటాయన్నారు. తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు పూర్తయిన నేపథ్యంలో వజ్రోత్సవ సంబురాలు మూడు రోజుల పాటు ఘనంగా జరపాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, తెలంగాణ అభిమానులు ఈ సంబురాల్లో పాల్గొనడమే కాకుండా పెద్ద ఎత్తున ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు.

## 19న క్వీన్ ఎలిజబెత్ అంత్యక్రియలు

### 17న లండన్ వెళ్లనున్న రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ,సెప్టెంబర్14:** క్వీన్ ఎలిజబెత్ 2 అంత్యక్రియలకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరుకానున్నారు. ఈ మేరకు 17న ఆమె లండన్‌కు వెళ్తారు. 19న ఎలిజబెత్ అంత్యక్రియలు జరుగుతాయి. భారత ప్రభుత్వం తరపున ఎలిజబెత్ 2అంత్యక్రియల్లో పాల్గొని సంతాపాన్ని తెలియ జేయనున్నారు. ఈ విషయాన్ని కేంద్ర విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. రాష్ట్రపతి అయిన తరవాత ముర్ము చేపట్టే తొలి విదేశీ పర్యటన ఇదే కావడం విశేషం. క్వీన్ ఎలిజబెత్ 2 మృతి పట్ల సంతాప సూచకంగా భారతదేశం సెప్టెంబర్ 11న జాతీయ సంతాప దినాన్ని పాటించింది. 1926లో జన్మించిన ఎలిజబెత్-2 సెప్టెంబర్ 8న మరణించారు. బ్రిటన్ ను 70 ఏళ్ల సుదీర్ఘకాలం పాటు పరిపాలించిన రాణిగా ఎలిజబెత్ 2 గుర్తింపు పొందారు. బ్రిటన్‌లో అర్థశతాబ్దం తర్వాత తొలిసారిగా ప్రభుత్వ లాంఛనాలతో ఎలిజబెత్ 2కి అధికారులు అంత్యక్రియలను నిర్వహించనున్నారు. వెస్ట్‌మినిస్టర్ అబ్బేలో ఆమె అంత్యక్రియలు జరగనున్నాయి.

## డిసెంబర్ నాటికి అంబేడ్కర్ విగ్రహం

### విగ్రహం ఏర్పాటు పనులను పరిశీలించిన మంత్రి

**హైదరాబాద్,సెప్టెంబర్ 14:** హైదరాబాద్ నడిబొడ్డున రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన 125 అడుగుల డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులు డిసెంబర్ నాటికి పూర్తి అవుతాయని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ఎన్టీఆర్ గార్డెన్‌లో నిర్మిస్తున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణపు పనులను మంత్రి శాసనసభ్యుల బృందంతో కలసి పరిశీలించారు. అనంతరం మంత్రి కొప్పుల మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని లిఖించి దేశ ఔన్నత్యాన్ని నిలబెట్టిన అంబేద్కర్ గౌరవార్థం సీఎం కేసీఆర్ 125 అడుగుల విగ్రహాన్ని నిర్మిస్తున్నందుకు దళిత వర్గాల తరపున కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా దేశ రాజధానిలో నూతనంగా నిర్మిస్తున్న పార్లమెంట్ భవనానికి ఆ మహనీయుడి పేరు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అదే సమయంలో బీజేపీకి చెందిన సభ్యుడు రఘునందన్ రావు తీర్మానం సమయంలో బయటకు వెళ్లడంలో అంతరార్థం ఏమిటన్నది ఆపార్టీ రాష్ట్ర నేత బండి సంజయ్ తేల్చి చెప్పాలని మంత్రి కొప్పుల డిమాండ్ చేశారు.




# నేటినుంచి ఎపి అసెంబ్లీ సమావేశాలు

## తొలిరోజే మూడు రాజధానులపై లఘుచర్చకు ప్లాన్

## విపక్షాలను ఎండగడుతూ ప్రజలకు సందేశం ఇచ్చేలా చర్చ

## కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లుచేసిన పోలీసులు..స్పీకర్ ఆదేశాలు

## సభలో అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం చేసిన చంద్రబాబు

**అమరావతి,సెప్టెంబర్14:** ఏపీ అసెంబ్లీ సమావేశాలకు సర్వం సిద్ధమైంది. ఎపి అసెంబ్లీ సమావేశాలు గురువారం నుంచి ప్రారంభం కాన్నాయి. సభ మొదటి రోజే 3 రాజధానుల అంశంపై లఘు చర్చ జరిగే అవకాశం ఉంది. 3 రాజధానుల అంశంపై సీఎం జగన్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చే అవకాశం ఉంది. అభివృద్ధి వికేంద్రీకరణ లక్ష్యాన్ని.. ప్రజల్లోకి సమగ్రంగా తీసుకెళ్లే యోచనలో ఏపీ ప్రభుత్వం ఉంది. గురువారం నుంచి జరిగే సమావేశాల్లో కీలక అంశాలపై చర్చ ప్రారంభించడంతోపాటు టీడీపీ ప్రచారాన్ని తిప్పికొట్టాలని వైసీపీ నిర్ణయించింది. మూడు రాజధానుల బిల్లు చర్చ వంటి అంశాలను సీఎం జగన్ నిర్ణయానికి వదిలివేశారు. బీఏసీ సమావేశంలో తెలుగుదేశం ప్రతిపాదించే అంశాలపై చర్చ చేపట్టి.. ఆ పార్టీని డిఫెన్స్‌లో పడేయాలని వ్యూహ కమిటీ సమావేశంలో పలువురు నేతలు సూచించారు. వర్షాకాల అసెంబ్లీ సమావేశాలకు అధికార వైసీపీ సన్నద్ధమైంది. పలు కీలక బిల్లులకు ఆమోదం తెలపడం, టీడీపీని డిఫెన్స్‌లో పడేసే విధంగా చర్చ చేపట్టాలని అధికారపార్టీ నిర్ణయించింది. సమావేశాలు ఐదు రోజులపాటు నిర్వహించాలని తాత్కాలికంగా నిర్ణయించారు. బిఏసీలో దీనిపై నిర్ణయం తీసుకోనున్నారు.

ఈనేపథ్యంలో అసెంబ్లీ సమావేశాలు విజయవంతం అయ్యేలా తీసుకోవల్సిన చర్యలపై శాసనసమండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు, శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, పోలీసు ఉన్నతాధికారులతో అమరావతి శాసనసభ కమిటీ హాలులో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీచేశారు. శాసనమండలి, శాసనసభా సమావేశాలను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లను పటిష్టంగా చేయాలని కోరారు. గత సమావేశాల్లో, ప్రస్తుతం సభ్యులు అడిగిన ప్రశ్నలన్నింటికీ సరైన సమాధానాలను సకాలంలో అందజేయాలని అన్ని ప్రభుత్వ శాఖల కార్యదర్శులకు సూచించారు. సమావేశాలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా పటిష్టమైన బందో బస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. శాసనమండలి ఛైర్మన్ మోషేను రాజు, శాసనసభాపతి తమ్మినేని సీతారాం వేర్వేరుగా మాట్లాడుతూ.. సభ్యులు అడిగే ప్రశ్నలకు సకాలంలో సరైన సమాధానాలను అందజేస్తూ వారి గౌరవాన్ని కాపాడాల్సి భాధ్యత అధికారులపై ఉందన్నారు. అటు వంటి సత్సాంప్రదాయం కొనసాగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గత సమావేశాల్లో గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలలో కొన్నింటికి ఇంకా సమాధానాలు అందజేయాల్సి ఉందని, ఆ సమాధానాలను కూడా ఈ సమావేశాల్లో అందజేయాలని సూచించారు. ఇదిలావుంటే అసెంబ్లీలో అనుసరించే వ్యూహంపై టిడిపి ఎమ్మెల్యేలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. చంద్రబాబు అధ్యక్షతన టీడీఎల్పీ సమావేశమైంది. ఈ భేటీలో టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. మొత్తం 18 అంశాలు లేవనెత్తేందుకు పట్టుబట్టాలని టీడీపీ నిర్ణయం తీసుకుంది. అమరావతి రాజధాని, పోలవరం, లిక్కర్ స్కామ్, నిరుద్యోగం, ప్రజాసమస్యలపై చట్టసభల్లో లేవనెత్తేందుకు టీడీపీ వ్యూహరచన చేస్తోంది. గురువారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభంకాన్న నేపథ్యంలో చంద్రబాబు చర్చించారు. సభ మొదటి రోజే 3 రాజధానుల అంశంపై లఘు చర్చ జరిగే అవకాశం ఉంది. దీంతో ప్రభుత్వానికి దీటుగా సమాధానం ఇచ్చేలా ఉండాలని దిశానిర్దేశం చేశారు.

# గ్రామ స్థాయిలోనే బాలలను రక్షించాలి

## గ్రామ బాలల రక్షణ అవగాహన సదస్సులో ఎర్రబెల్లి

**కరీంనగర్,సెప్టెంబర్14:** గ్రామ స్థాయిలోనే బాలలను రక్షించాలని ప్రభుత్వం గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసిందని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కరీంనగర్




కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన గ్రామ బాలల రక్షణ అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.బాలల రక్షణ కర దీపికను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలోని 12,769 గ్రామాల్లో కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇంకా కొన్ని గ్రామాల్లో కమిటీలు వేయాల్సి ఉంది. కమిటీలో సర్పంచ్ చైర్మన్‌గా, అంగన్‌వాడీ టీచర్ కన్వీనర్‌గా, గ్రామ స్కూల్ హెడ్ మాస్టర్, ఎంపీపీ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారని ఆయన తెలిపారు.కమిటీలు బాగా పని చేయాలని ఆయన సూచించారు. గ్రామ పంచాయతీ స్థాయిలోనే బాలల రక్షణ జరగాలి. పోలీస్ స్టేషన్, కోర్టుల దాకా వెళ్లే పరిస్థితి రావద్దు అన్నారు. రాష్ట్ర స్థాయి దాకా సమస్యలు పోవద్దు అంటే, సర్పంచులు ఆక్టివ్ గా పని చేయాలి. బాలల హక్కుల కమిషన్ చెప్పిన విధంగా మార్గదర్శకాలు, సూచనలు పాటించాలి. బాలలను కార్మికులుగా, ఇండ్లలో పనులకు పెట్టుకోవడం వంటి వాటిని నివారించాలన్నారు. చదువుకునే వయసు పిల్లలు కచ్చితంగా స్కూల్ లో ఉండాలి. మన రాజ్యాంగంలో చెప్పినట్లుగా నిర్బంధ విద్యను అందించాలని మంత్రి ఎర్రబెల్లి అన్నారు. కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యేలు సుంకే రవి శంకర్, రసమయి బాలకిషన్, జెడ్పీ చైర్మన్ విజయ, కరీంనగర్ మున్సిపల్ మేయర్ సునీల్ రావు, జిల్లా కలెక్టర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాతీయ సమైక్య వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):** తెలంగాణ జాతీయ సమైక్య వజ్రోత్సవాల ఏర్పాట్ల పై బీసీ సంక్షేమ మరియు పౌరసరఫాలశాఖ మంత్రి గంగుల



కమలాకర్ వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్ కనుమల్ల విజయ, ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకే రవిశంకర్, సుడా చైర్మన్ జీవి రామకృష్ణారావు, నగర మేయర్ వై సునీల్ రావు, జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, సిపి సత్యనారాయణ, అదనపు కలెక్టర్లు గరిమ అగర్వాల్, శ్యామ్ ప్రసాద్ లాల్, ట్రైని కలెక్టర్, అధికారులు పాల్గొన్నారు.



ఈనెల 16న జరగే భవన నిర్మాణ రంగాల సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని శ్రీమన్ నారాయణపురం గ్రామంలో కరపత్రాల పంపిణీ. పాల్గొన్న జిల్లా అధ్యక్షులు రాసమళ్ల కొమరయ్య, తూడి అంజయ్య, చింత మహేందర్, తూడి భాస్కర్, తూడి కృష్ణ. కుమ్మరికుంట్లా సాయిలు, గొల్లురి కిషన్, గొల్లురి రేణుబాబు,గొల్లురి ఎల్లయ్య, తూడి రాములు, తూడి సంజీవ, లక్ష్మయ్య వార్తల శ్రీను, చాతర్ల రవి, తూడి రామచంద్రం, అశోక్, కుమ్మరికుంట్ల దాసు, తూడి రేణుబాబు.

## పోషణ మాస దినోత్సవ వేడుకలు

**కోరుట్ల టౌన్ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):** పోషణ మాస దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని 22 వార్డ్ లోని అంగన్‌వాడీ సెంటర్‌లో



పోషణ మాసం ఉత్సవాలను ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రేమలత ఆధ్వర్యంలో నిర్వహించారు. పిల్లలకు పాలు, తేనె, ఆపిల్ తో చేసిన పోషకాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రేమలత మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు పోషక విలువలు గల ఆహారాన్ని ఖచ్చితంగా తీసుకోవాలని అన్నారు. చిన్న పిల్లల ఎదుగుదల కొలతలను పరిశీలించారు. క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చి పాలు గుడ్లు తీసుకోవాలని అన్నారు. అనంతరం పోషణస్థితిపై అవగాహన కల్పిస్తూ కార్డులను గర్భిణీలకు, మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ హైమదీ బేగం, ఆయా రాణి, పిల్లులు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీకై సమావేశము

**ధర్మపురి సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):** ధర్మపురి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఎడ్ల చిట్టిబాబు ఆధ్వర్యంలో చిన్న పిల్లలలో నులి పురుగుల నివారణ కొరకు మాత్రల పంపిణీ కొరకు సమావేశము నిర్వహించారు. మాత్రల



పంపిణీ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బత్తిని అరుణ గారు, మార్కెట్ కమిటీ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్ కుమార్, మున్సిపల్ ఛైర్మన్ సంగి సత్తెమ్మ, ఎంపిడివో ప్రవీణ్ కుమార్, డాక్టర్ నరేష్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నాయకులలకు వత్తాసు పలుకుతూ బాధితులకు అన్యాయం చేస్తున్న "ఎస్సై"

- తప్పుడు సమాచారంతో గౌరవ న్యాయస్థానాన్నే తప్పుదారి పట్టించాలని చూస్తున్నాడని ఆరోపణ
- అస్సలు కేసులు ప్రక్కకు - తప్పుడు కేసులు కోర్టుకు...
- బుగ్గారం ఎస్సై 'తీగల అశోక్" పై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి:
- జిల్లా ఎస్పీ సింధూ శర్మకు తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి పిర్యాదు
- బుగ్గారం లో జోరుగా అసాంఘిక కార్యకళాపాలు,
- సివిల్ పంచాయతీలు, జోరుగా సెటిల్ మెంట్లు, విచ్చల విడిగా దోపిడీలు
- అధికారుల అండదండలతోనే ఇవన్నీ సాధ్యం

**బుగ్గారం సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):** స్థానిక నాయకులకు వత్తాసు పలుకుతూ బాధితులకు అన్యాయం చేస్తున్న జగిత్యాల జిల్లా బుగ్గారం ఎస్సై 'తీగల అశోక్" పై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా ఎస్పీ సింధూశర్మకు తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి పిర్యాదు చేశారు. ఈసందర్భంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తప్పుడు సమాచారంతో గౌరవ న్యాయస్థానాన్నే తప్పుదారి పట్టించాలని బుగ్గారం ఎస్సై చూస్తున్నాడని ఆరోపించారు. గత మే నెల 1న తనపై బుగ్గారం పోలీస్ స్టేషన్ గేటు ముందు జరిగిన దాడి, హత్యాయత్నం పై అప్పటి ""ఎస్సై జి.సందీప్"" నిందితులపై కేసు నమోదు చేశారన్నారు. ఈ కేసులో మరికొందరి పేర్లు ఎఫ్ఐఆర్ నందు ఇంకా చేర్చాల్సి ఉన్నదని తెలిపారు. కానీ.. అట్టి కేసులో కేవలం ఇద్దరు వ్యక్తులు అనగా కండ్లే అనిల్, నగునూరి స్వామి అలియాస్ శ్రీనివాస్ గౌడ్ పై చార్జ్ షీట్ దాఖలు చేసి ముఖ్యమైన వ్యక్తులు అయిన సర్పంచ్ భర్త మూల శ్రీనివాస్ గౌడ్, అతని తండ్రి మూల శంకరయ్య గౌడ్, బుగ్గారం వైస్ ఎంపిపి జోగినిపెల్లి సుచెందర్ రావు లతో పాటు మరికొందరి నాయకుల పేర్లు తొలగించాలని చూస్తున్నాడన్నారు. ఈ కేసులో వారి ప్రమేయం లేనట్లు గౌరవ న్యాయస్థానానికి తప్పుడు సమాచారం ఇచ్చి గౌరవ న్యాయ స్థానాన్నే తప్పుదారి పట్టించాలని ప్రస్తుత ""ఎస్సై తీగల అశోక్"" ప్రయత్నం చేస్తున్నారని చుక్క గంగారెడ్డి ఆరోపించారు.




తనపై జరిగిన దాడి సంఘటన బుగ్గారం పోలీస్ స్టేషన్ లోని సిసి కెమెరాలలో రికార్డ్ కూడా అయిందన్నారు. సిసి కెమెరాల పుటేజీలు ఇవ్వాలని సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తులు చేసినా బుగ్గారం పోలీస్ అధికారులు స.హ.చట్టాన్ని కూడా ఉల్లంఘించి తనకు సిసి పుటేజీలు గానీ, ఇతర సమాచారం కానీ ఇవ్వడం లేదన్నారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం విషయంలో డిఎల్ పీవో కనకదుర్గ జూన్ 28న విచారణ జరిపారని, పోలీస్ బందోబస్తు ఉండగా కూడా సర్పంచ్ భర్త, వారి అనుచరులు నానా హంగామా సృష్టించారని ఆరోపించారు. మహిళా అధికారిణి డిఎల్ పీవో కనకదుర్గ విచారణ చేస్తుండగానే గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, క్షేత్ర స్థాయి పరిశీలనా ప్రాంతాలైన బస్టాండ్, ప్రధాన రోడ్డు మీద కూడా అల్లర్లు సృష్టించి భౌతిక దాడులకు దిగే ప్రయత్నాలు చేశారన్నారు.

ఈ సంఘటనలపై జూన్ 29న బుగ్గారం ఎస్సై తీగల అశోక్ కు వేర్వేరుగా రెండు పిర్యాదులు చేశానన్నారు. వెంటనే రశీదు ఇవ్వకుండా సతాయించి, పోలీస్ స్టేషన్ కు నాలుగు రోజులపాటు అనేకసార్లు తిప్పించుకొని జులై 2న రశీదులు జారీ చేశారన్నారు. 1). జేజి /బియూజి జేజిఎల్/ 290622/00174. 2). జేజి /బియూజి జేజిఎల్ / 290622/00175 ఎన్ని సార్లు అడిగినా నేటి వరకు వారిపై కేసు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ప్రతులు ఇవ్వడం లేదన్నారు. సర్పంచ్ భర్త, వైస్ ఎంపిపి లతో పాటు మండలంలోని కొందరు రాజకీయ నాయకులకు మాత్రమే అనుకూలంగా ఉంటూ వారి చెప్పుడు మాటలతో ప్రస్తుత 'ఎస్సై తీగల అశోక్' తన విధులను, తన వృత్తి ధర్మాన్ని వదిలిపెట్టి తనతో పాటు బుగ్గారం మండల ప్రజలను అనేక ఇబ్బందులకు, అన్యాయాలకు గురి చేస్తున్నారని చుక్క గంగారెడ్డి ఆరోపించారు. బుగ్గారం పోలీస్ స్టేషన్ లో న్యాయమైన కేసులు ప్రక్కకు పోతున్నాయని అన్యాయంగా సామాన్యులపై తప్పుడు కేసులు నమోదై కోర్టుకు పోతున్నాయని మండల ప్రజల ద్వారా కూడా తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. ఇదే పోలీస్ స్టేషన్ లో నాయకులు బలవంతంగా ఒక ఎస్సీ వ్యక్తితో తనపై అన్యాయంగా తప్పుడు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టించారని అన్నారు. అందులో కూడా సర్పంచ్ భర్త తన కారులో సాక్షులను బలవంతంగా డిఎస్పీ కార్యాలయానికి తీసుకెళ్ళి తప్పుడు సాక్ష్యం చెప్పించారని, ఇందుకు కూడా వారితో ప్రస్తుత ఎస్సై తీగల అశోక్ చేతులు కలిపి సహకరించినట్లు తెలిసిందన్నారు. బుగ్గారం సర్పంచ్ భర్త మూల శ్రీనివాస్ గౌడ్ కు, వైస్ ఎంపిపి జోగినిపెల్లి సుచెందర్ రావు లకు అత్యంత సన్నిహితులుగా, అనుచరులుగా ఉన్న వ్యక్తులే ఆగస్టు 18న బుగ్గారం లో జరిగిన అత్యంత దారుణమైన ""వివాహిత హత్య కేసులో"" ప్రధాన నిందితులుగా ప్రజల నుండి ఆరోపణలు ఎదుర్కొంటున్నారని సూచించారు. ఈ ప్రధాన నిందితులు, సర్పంచ్ భర్త మూల శ్రీనివాస్ గౌడ్, మండల వైస్ ఎంపిపి జోగినిపెల్లి సుచెందర్ రావు, మూల శంకరయ్య గౌడ్ తో పాటు మరికొందరు కలిసే తనపై పోలీస్ స్టేషన్ గేటు ముందు గత మే నెల 1న దాడిచేసి, హత్యాయత్నం చేసిన కేసులో కూడా ""నిందితులు"" గా ఉన్నారని జిల్లా ఎస్పీకి ఇచ్చిన పిర్యాదు లో ఆయన పేర్కొన్నారు. అంతే కాకుండా వీరంతా బుగ్గారం ఎస్సై గా వచ్చిన వారిలో అనుకూలంగా ఉన్న కొందరు ఎస్సైలకు అత్యంత సన్నిహితంగా ఉంటూ నేటికీ సివిల్ పంచాయతీ లలో, భూ తగాదాలలో, కుటుంబ కలహాలలో, ఇతర పంచాయతీ లలో జోక్యం చేసుకొని బహిరంగంగా, అంతర్గతంగా కుమ్మక్కై పంచాయతీలు, బలవంతపు సెటిల్ మెంట్లు కూడా చేస్తున్నారని, అసాంఘిక కార్యకలాపాలకు, విపరీతంగా దోపిడీలకు పాల్పడి ఆస్తులు కూడగట్టుకుంటున్నారని ఆరోపించారు. వీటన్నింటి పై, తాను చేసిన ఫిర్యాదులపై, ఎస్సై తీగల అశోక్ యొక్క ప్రవర్తనా తీరుపై, తనపై నమోదైన తప్పుడు ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుపై, సర్పంచ్ భర్త కారులో వచ్చి బలవంతంగా చెప్పించిన తప్పుడు సాక్ష్యాలపై, పోలీస్ స్టేషన్ లోని ఇతర తప్పుడు కేసులపై పూర్తిస్థాయిలో పునః విచారణ జరిపించాలని జిల్లా ఎస్పీ సింధూశర్మను ఆయన కోరారు. చట్టపరంగా, శాఖాపరంగా తగు కఠిన చర్యలు తీసుకొని ఇంకోసారి ఇలాంటి అన్యాయాలు - అక్రమాలు, నష్టాలు, దోపిడీలు - దౌర్జన్యాలు, దాడులు, హత్యలు - హత్యాయత్నాలు జరుగకుండా చూసి తనకు, తన కుటుంబానికి, బుగ్గారం మండల ప్రజలకు ఎలాంటి హాని కలుగకుండా కాపాడాలని చుక్క గంగారెడ్డి పోలీస్ ఉన్నతాధికారులను వేడుకున్నారు.

### ప్రగతి భవన్‌కు అంబెడ్కర్ భవన్‌గా...

## కొత్త సచివాలయానికి సర్దార్ పటేల్ భవన్‌గా నామకరణం చెయ్యాలి

**బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.**

**జగిత్యాల సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):** కెసిఆర్ నివసిస్తున్న ప్రగతి భవన్ కు అంబెడ్కర్ భవన్ గా, కొత్త సచివాలయానికి సర్దార్ పటేల్ భవన్ గా నామకరణం చెయ్యాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగిత్యాల లోని అనుమల్ల కృష్ణహరి, కౌన్సిలర్ నివాసంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ.... రాజ్యాంగ బద్దంగా ఎన్నికై ముఖ్యమంత్రి పదవి తన ఎడమకాలి చెప్పుతో సమానం అని రాజ్యాంగాన్ని అవహేళన చేసిన ముఖ్యమంత్రి గతంలో ప్రపంచ మేధావి అంబెడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రకటించి అంబెడ్కర్ ను అవమానించారని అన్నారు. దానికి ప్రాయచిత్తంగా ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రగతి భవన్ ను అంబెడ్కర్ భవన్ గా మార్చాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ సంస్థానంగా ఉన్న తెలంగాణ ప్రాంతాన్ని నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి చేసి తెలంగాణ ప్రాంత ప్రజలకు స్వేచ్ఛా వాయువులను అందించిన సర్దార్ పటేల్ భవన్ గా కొత్త సచివాలయానికి నామకరణం చేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అనుమల్ల కృష్ణహరి లు డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన ముఖ్యమంత్రి దళితులను మచ్చిక చేసుకోవడం కోసం మాత్రమే అంబెడ్కర్ నినాదం ఎత్తుకున్నారని కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఏనాడు కూడా అంబెడ్కర్ జయంతి వర్ధంతులకు అంబెడ్కర్ చిత్రపటానికి దండవేసి దండం పెట్టిన పాపాన పోలేదన్నారు. అంతేకాకుండా ట్యాంకు బండ్




పక్కన 125 అడుగుల అంబెడ్కర్ విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని చెప్పి ఆరేళ్ళు గడిచిన ఇంతవరకు పురోగతి లేదన్నారు. నరేంద్రమోదీ హయాంలో అంబెడ్కర్ గారికి అరుదైన గౌరవం ఇచ్చారని వారి జన్మదినాన్ని ఐక్యరాజ్య సమితి చేత ప్రపంచ విజ్ఞాన దినోత్సవంగా ప్రకటింప చేసిన విషయం టీఆరెస్ నాయకులు తెలుసుకోవాలన్నారు. అంతేకాకుండా అంబెడ్కర్ పుట్టిన, చదివిన, నిర్యాణం పొందిన అయిదు ప్రదేశాలను పంచాతీర్థాలుగా తీర్చిదిద్ది ప్రపంచ పర్యాటక కేంద్రంగా మార్చిన ఘనత మోడీదే అన్నారు. నూతన పార్లమెంటు భవనానికి అంబెడ్కర్ పేరు పెట్టాలని సూచించిన ముఖ్యమంత్రి ముందుగా ప్రగతి భవన్ ను అంబెడ్కర్ భవన్ గా నామకరణం చేసి అంబెడ్కర్ మ్యూజియం, సమావేశ మందిరం ఏర్పాటు చేసి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేపీ లీగల్ సెల్ నాయకులు బెజ్జారపు ప్రవీణ్ కుమార్, జున్ను రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి లో జువ్వాడి నర్సింగ్ రావు గృహంలో మెటుపల్లి పట్టణం, మల్లాపూర్ మండల ముఖ్య కార్యకర్తలతో సమావేశం అయిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలు



## పెన్షన్ గుర్తింపు కార్డుల పంపిణీ

**రాయికల్ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా



అందిస్తున్న ఆసరా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు రాయికల్ పట్టణములో పాత పెన్షన్ దారులకు పెన్షన్ గుర్తింపు కార్డులను మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ.... కొత్తగా మంజూరు అయిన 453 మందికి పెన్షన్ గుర్తింపు కార్డులను మరియు ధ్రువపత్రాలను ఎమ్మెల్యే యం. సంజయ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేసామని పాత పెన్షన్ దారులు మొత్తం 3283 మందికి ఇట్టి పెన్షన్ గుర్తింపు కార్డులను పంపిణీ చేస్తామని తెలియజేసారు.

## మృతుని కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేసిన తీన్మార్ మల్లన్న టీమ్

**చొప్పదండి సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా తీన్మార్ మల్లన్న టీమ్



చొప్పదండి నియోజకవర్గంలో పర్యటించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రజల సమస్యలను తెలుసుకునేందు వెళ్లిన మల్లన్న టీమ్ ఈ మధ్య కాలంలో కాలంచేసిన పలు మృతుల కుటుంబాలను కలిసి పరామర్శించారు. గంగాధర మండలానికి చెందిన కుటుంబ పెద్దదిక్కు అయినటువంటి కాసర్ల మల్లేశం చనిపోగా పేదరికంలో ఉన్న వారి కుటుంబాన్ని గమనించిన మల్లన్న టీమ్ బియ్యం మరియు నిత్యావసర సరుకులు అందజేశారు. మృతుల కుటుంబ సభ్యులకు కళతచెందొద్దని చెప్పి, అండగా నిలిచి ధైర్యాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ అఖిల్ పాషా, కో కన్వీనర్ రమేష్, జిల్లా సభ్యులు గడ్డం వేణు, చొప్పదండి నియోజకవర్గ కన్వీనర్ కొప్పుల వెంకటేష్, టీం సభ్యులు ముక్కెర గంగరాజు, సతీష్, చెందు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సతీష్ కుమార్ కి వినతిపత్రం అందించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కొంకటి ప్రశాంత్

**చిగురుమామిడి సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండల




కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పెట్టించుట గురించి చుట్టుప్రక్కల గ్రామాల్లో ఉన్న పేద మరియు మధ్య తరగతి విద్యార్థిని విద్యార్థులు ఇట్టి కళాశాలలో చదువుకుంటున్నారు ప్రస్తుతం కళాశాలలో 142 మంది విద్యార్థినీ విద్యార్థులు కలరు ఉదయం 9 గంటలకు కళాశాలకు వచ్చిన విద్యార్థులు తిరిగి సాయంత్రం నాలుగు గంటలకు ఇంటికి వెళ్తున్నారు. మధ్యాహ్న సమయంలో భోజనాలు లేక ఇంటి దగ్గర నుండి టిఫిన్ బాక్స్ తెచ్చుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారు చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భోజనం పెట్టించి విద్యార్థుల ఆకలి తీర్చగలరని హుస్నాబాద్ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ కు అఖిల భారత విద్యార్థి సమైక్య జిల్లా ఉపాధ్యక్షుడు కొంకటి ప్రశాంత్ వినతి పత్రం అందించారు.

## విద్యార్థి సమస్యలపై ఎస్.ఎఫ్.ఐ. పోరాటం అభినందనీయం

నరేందర్ రెడ్డి

**కరీంనగర్ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):** ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 4వ మహాసభలు కరీంనగర్‌లో నిర్వహించడం సంతోషకరమైన విషయమని ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల ఆదినేత వి నరేందర్ రెడ్డి అన్నారు. ఉద్యమాల జిల్లాగా పేరుగాంచిన కరీంనగర్లో నిర్వహించడం శుభ పరిణామం అని, జాతీయ స్థాయిలో ఎస్ఎఫ్ఐ పోరాటం అభినందనీయం అన్నారు. విద్యార్థి సంఘం ప్రతినిధులలో మహిళలు అధిక సంఖ్యలో ఉండడం అభినందనీయమని, విద్యార్థి సమస్యల పైన ఎస్ఎఫ్ఐ నిరంతర పోరాటం చేయడాన్ని అభినందించారు. ప్రారంభ సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రామ్మూర్తి,నాగరాజు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, మిల్కురి వాసుదేవరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి గుడికందుల సత్యం, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి, సిఐటియు ఉపాధ్యక్షులు గిట్ల ముకుంద రెడ్డి, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. బీమా సాహెబ్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి తిరుపతి, పాల్గొన్నారు.



# దశదినకర్మకు హాజరైన డిసిసి అధికార ప్రతినిధి

**చిగురుమామిడి సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండల



సిపిఐ కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి తల్లి లంబాడిపల్లె గ్రామ సర్పంచ్ నాగెల్లి వఖుల అత్త నాగెల్లి ఈశ్వరమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో బుధవారం జరిగిన దశదినకర్మలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత హాజరై మృతురాలి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికారప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి, చిగురుమామిడి పట్టణ అధ్యక్షుడు పూల లచ్చిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు చట్ల కనకరాజు యువజన సంఘాల జిల్లా ఉపాధ్యక్షుడు చట్ల సమ్మయ్య తదితరులున్నారు.

# ఇంటింటా వైద్య పరీక్షలు నిర్వహించాలి

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్

**కోరుట్ల టౌన్ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):** పట్టణ ప్రజలకు ఇంటింటా వైద్య పరీక్షలు నిర్వహించాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అధికారులను కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల డెంగ్యూ వంటి విష జ్వరాల భారిన పడుతున్నారని అలాంటి ప్రజలకు ప్రైవేట్ ఆసుపత్రులు అదునుచూసి వేళల్లో బిల్లు వేస్తున్నాయని మండి పడ్డారు. పట్టణంలో చిన్న, మధ్య తరగతి ల, పేద కుటుంబాల ప్రజలు ఇటీవల డెంగ్యూ బారిన పడుతున్నారని అలాంటి వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం అందించాలన్నారు.



# జిల్లా పరిషత్ హైస్కూల్‌లో హిందీ దివస్

**కొడిమ్యాల సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో బుధవారం రోజున జాతీయ హిందీ దినోత్సవాన్ని



పురస్కరించుకొని మండల స్థాయి ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. ఇట్టి హిందీ దినోత్సవం లో మండలంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు మరియు హిందీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి జడ్పీహెచ్ఎస్ కొడిమ్యాల ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు డి. మన్మధ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖన , పాటలు, నృత్య , కవితల పోటీలను నిర్వహించారు. విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. కేజీబీవీ విద్యార్థినిలు చేసిన సంతోషిమాత నృత్య రూపకం ఎంతగానో ఆకట్టుకుంది. ఇట్టి కార్యక్రమంలో ఆర్‌యూపిపిటి రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ మండల అధ్యక్షులు బొమ్మ సురేష్, ఉపాధ్యాయులు కే. తిరుపతి ఎస్. పద్మజ, ఎం. కిషోర్ కుమార్, సప్తరాగిణి, విజయ శకుంతల, పద్మ, ఉమా, ముమ్మాడి రాజ్ కుమార్, లావణ్య మరియు ఐఆర్‌టి ఉపాధ్యాయుడు ఎం. సురేష్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులు వివిధ పోటీలలో చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థి విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేసారు.



కరీంనగర్ గ్రంథాలయ చైర్మన్ గా నియమితులైన పొన్నం అనీల్ కుమార్ గౌడ్ ను అభినందించిన బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు.

### సమన్వయంతో జాతీయ సమైక్యత వజ్రోత్సవాల

# కార్యక్రమాలను విజయవంతం చేయాలి

**జనగామ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):** జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను సమన్వయంతో చేపట్టి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య కోరారు. బుధవారం ఐడిఓసి కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో జాతీయ సమైక్యత వజ్రోత్సవాల వేడుకల నిర్వహణపై డిసిపి సీతారాం, జనగామ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అధ్యక్షతన జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోకల జమున, అధికారులు, ప్రజాప్రతినిధుల తో జిల్లా కలెక్టర్ సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో సంయుక్తంగా సహకరిస్తూ విజయవంతం చేయాలని కోరారు. ప్రధానంగా 16వ తేదీన ర్యాలీలో నియోజకవర్గ వారీగా 15 వేల మంది ప్రజలు పాల్గొంటున్నారని, రోడ్లు భవనాలు అతిథిగృహం ఎదురుగా ర్యాలీని ప్రారంభించడం జరుగుతుందని తెలియజేస్తూ, ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా పోలీసు అధికారులు వాహనాలను నిర్దేశించిన పార్కింగ్ స్థలాలకు తరలించాలన్నారు. ప్రజలు పోలీస్ అధికారులకు సహకరించాలని క్రమశిక్షణతో ర్యాలీలో పాల్గొనాలన్నారు. ఉత్తేజపూరితమైన నినాదాలతో ర్యాలీ నెహ్రూ చౌక్ మీదుగా బస్టాండ్ చౌరస్తా వద్ద ఉన్న ప్రిస్టన్ కాలేజీలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణానికి చేరు కోవాలన్నారు. ప్రిస్టన్ కళాశాలలో ఏర్పాటు చేయబడిన సభలో పలు వక్తలు ప్రసంగిస్తారని అనంతరం భోజన సదుపాయాలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ భోజనం చేసే విధంగా ప్రణాళిక బద్ధంగా కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ర్యాలీలో పాల్గొన్న వారందరికీ భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ.... సెప్టెంబర్ 17 భారత దేశంలో నిజాం ప్రభుత్వం విలీనమైన రోజు అని చెప్పారు. అందుకే వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. 16వ తేదీన జనగామ నియోజకవర్గంలో చేపడుతున్న ర్యాలీ లో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పాల్గొంటున్నట్లు తెలియజేశారు. నియోజకవర్గం లోని ఎనిమిది మండలాలు రెండు మున్సిపాలిటీలు నుండి స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆశ కార్యకర్తలు అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు విద్యార్థులు పాల్గొంటున్నట్టు తెలియజేశారు. 15వ తేదీ సాయంత్రంలోగా జాతీయ పతాక జెండాలు అందుబాటులోకి తెచ్చుకోవాలి అన్నారు. చేర్యాల బచ్చన్నపేట కొమరవెల్లి మద్దూరు, ధూల్ మెట్ మండలాల



నుండి వచ్చే వాహనాలు షామీర్పేట వద్ద ఏర్పాటుచేసిన పార్కింగ్ స్థలాల్లో పార్కింగ్ చేయాలన్నారు వీరందరికీ వడ్లకొండలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో భోజన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. బచ్చన్నపేట మండలం వారికి బృందావన్ గార్డెన్, జనగామ రూరల్ వారికి బాలాజీ ఫంక్షన్ హాల్, జనగామ టౌన్ వారికి ఎస్ఎస్ఎన్ , బతుకమ్మ కుంట, ఎన్.ఎం.ఆర్ గార్డెన్, గాయత్రి గార్డెన్ లలో ఏర్పాట్లు చేయాలన్నారు. 17వ తేదీన హైదరాబాద్ వెళ్లే వారికి ఘట్కేసర్ పరిసర ప్రాంతంలోని ఓషాపూర్ వద్ద భోజనాల ఏర్పాట్లు చేయాలన్నారు. శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని భోజనాల వద్ద అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు చెత్తను తరలిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. 18వ తేదీన సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి ఆయా రంగాలలో నిష్ణాతులైన వారిని సత్కరించుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జడ్పి సీఈవో విజయలక్ష్మి, ఏఎస్పి దేవేందర్ రెడ్డి, సిఐ శ్రీనివాస్, డిఆర్డిఏ పిడి రాంరెడ్డి, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రక పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులు

**జనగామ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చారిత్రికమైన పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి. అబ్బాస్ అన్నారు. బుధవారం జనగామ పట్టణ కేంద్రంలోని సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ నేల రాజకీయ చైతన్యానికి పెట్టింది పేరని, నైజాం నియంతృత్వానికి వ్యతిరేకంగా జరిగిన సాయుధ రైతాంగ పోరాటం ప్రధాన కారణమని, 'నీ బాంచన్ కాల్మొక్త' అని బతుకులు గడుపుతున్న సామాన్యులు "నీ గోరీకడ్తం కొడుకో నైజాము సర్కరోడా" అని తిరుగుబాటు బావుటా నెగరేసి ధిక్కార స్వరాన్ని వినిపించి, మహత్తర పోరాటం నడిపింది కమ్యూనిస్టులేనని, ఈ సందర్భంగా జనగామ పట్టణ కేంద్రంలోని ప్రెస్టన్ గ్రౌండ్ లో సెప్టెంబర్ 17న జరిగే తెలంగాణ విలీన దినోత్సవం భారీ బహిరంగ సభకు సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి హాజరవుచున్నారని, ఈ సభకు జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో అన్ని వర్గాల ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎదునూరి




వెంకటరాజ్యం, రాపర్తి రాజు, ఇర్రి అహల్య, బోట్ల శేఖర్, పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు పోత్కనూరి ఉపేందర్, భూక్యా చందు నాయక్, సుంచు విజేందర్, పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకటమల్లయ్య, బిట్ల గణేష్, కళ్యాణం లింగం, దూసరి నాగరాజు, వివిధ ప్రజాసంఘాల నాయకులు అజ్మీరా సురేష్, పోత్కనూరి కనకాచారి, లావుడి అనిల్ చౌహాన్, తేజావత్ గణేష్, పంతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ మెడికల్ కాలేజీ ఫౌండేషన్ డే

**అలుమ్నీ అసోషియేషన్ సేవలు అభినందనీయం**

**పాల్గొన్న నిమ్స్ మాజీ డైరెక్టర్, గాంధీ సూపరింటెండెంట్**

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):** గాంధీ మెడికల్ కాలేజీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు కాలేజీ ప్రాంగణంలోని అలుమ్నీ భవనంలోని ఆడిటోరియంలో బుధవారం ఘనంగా జరిగాయి. అలుమ్నీ అసోషియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 14 వేడుకల్లో గాంధీ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రాజారావు, నిమ్స్ మాజీ డైరెక్టర్ రాజారెడ్డి, అలుమ్నీ ప్రతినిధులు ముఖ్యఅతిథులుగా హజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రసంగించారు. మెడికల్ స్టూడెంట్స్ ప్రతిభను గుర్తించి వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్న అలుమ్నీ అసోషియేషన్ సేవలను పలువురు వక్తలు కొనియాడారు. కరోన పాండమిక్ సమయంలో గాంధీ ఆస్పత్రికి లక్షలాది రూపాయల విలువైన వైద్యపరికరాలు, యంత్రాలు, పీపీఈకిట్లు, ఎన్95 మాస్కలు, శానిటైజర్లను వితరణగా అందించడం హర్షనీయమన్నారు. అనంతరం ఆయా విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించిన సూపర్ స్పెషాలిటీ, పీజీ, ఎంబీబీఎస్ మెడికల్ స్టూడెంట్స్ కు గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్లు, స్కాలర్‌షిప్‌లను అందించారు. పలువురు సీనియర్ వైద్య ఉపాధ్యాయులకు పుష్పగుచ్ఛం అందించి, శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గాంధీ సూపరింటెండెంట్ రాజారావు, డిప్యూటీ శోభన్‌బాబు, ఆర్ఎంఓ%--%1 జయకృష్ణ, ఐఎంఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సంపత్‌రావు, అలుమ్నీ అధ్యక్ష,కార్యదర్శులు డాక్టర్ జీఆర్ లింగమూర్తి, వెంకటరత్నం, నిమ్స్ మాజీ డైరక్టర్ రాజారెడ్డి,




అలుమ్నీ మాజీ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, అలుమ్నీ ఎడ్యుకేషన్ సెంటర్ ప్రెసిడెంట్ లింగయ్య,అలుమ్నీ ప్రతినిధులు శ్రవణ్‌కుమార్, నాగమణి, చంద్రశేఖర్, రవికుమార్, నాగార్జున చక్రవర్తి, మహాలక్ష్మీ, సంగీత, జానకీ లతోపాటు పెద్దసంఖ్యలో వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

### తెలంగాణ విమోచన దినోత్సవాన్ని

# రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బైక్ ర్యాలీ

**జనగామ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ యువ మోర్చా అధ్యక్షులు మహిపాల్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బైక్ ర్యాలీ నిర్వహించారు. బిజెపి రాష్ట్ర నాయకురాలు గాడిపల్లి ప్రేమలతా రెడ్డి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.... దేశానికి స్వాతంత్రం ఆగస్టు 15 రోజు సిద్ధిస్తే తెలంగాణ ప్రాంతానికి మాత్రం సెప్టెంబర్ 17 నైజాం నిరంకుశ పాలన నుండి ఈ ప్రాంతానికి విముక్తి లభించిందని, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించడం లేదని అన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో అధికారికంగా విమోచన దినోత్సవాన్ని సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ముక్కెర తిరుపతి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మడుగుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు సౌడ రమేష్, శివరాజ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు బీరప్ప, భువనగిరి పార్లమెంటు కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు పవన్ శర్మ, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు దేవర ఎల్లయ్య, జిల్లా కార్యదర్శి మార్గ ఉపేందర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గుజ్జుల నారాయణ, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిరెడ్డి మహేందర్ గౌడ్, వెంకటరెడ్డి, రామ్ కోటి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోట వినోద్, బిజెపి మండల అధ్యక్షులు తిరుపతి ఆవుల శ్రీను రెడ్డి, సోమిరెడ్డి బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ నవీన్ క్రాంతి పాల్గొన్నారు.



# జాతీయ భాష హిందీ దినోత్సవ కార్యక్రమం

**రాయికల్ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):** రాయికల్ మండలంలోని మైథాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జాతీయ భాష హిందీ దినోత్సవం సందర్భంగా విద్యార్థిని ,విద్యార్థులకు పలు రకాల పోటీలు




నిర్వహించారు. వీటిలో ఆదర్శ వాచన్, ఆదర్శ లేఖన్ పోటీలు, ఉపన్యాస పోటీలు, పాటల పోటీలు, నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు సింగు సత్తయ్య తో పాటు ఉపాధ్యాయ బృందం శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయ బృందం హిందీ పండితులు సురేష్ ను శాలువా తో సత్కరించారు. అలాగే విజేతలకు కూరగాయల సురేష్ బహుమతులు ప్రధానం చేశారు. దానితో పాటు హిందీ కవుల యొక్క చిత్రపటాలను పాఠశాలకు బహుమానంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, రవి, గంగరాజం, సురేష్, అంకారావు, దేవేందర్, విజయ, సుగుణ, కళ, పాల్గొన్నారు.



జనగామ పురపాలక సంఘ నూతన కమిషనర్‌గా బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించిన జంపాల రజిత

# డెంగ్యూ జ్వరంతో ఓ చిన్నారి మృతి, పరామర్శ

**రాయికల్ సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):** రాయికల్ పట్టణంలోని ఇటీవల విష జ్వరంతో మృతి చెందిన ఓ చిన్నారి కుటుంబాన్ని ఆల్ ఇండియా



అంబేద్కర్ జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జి కాయితి శంకర్ బుధవారం పరామర్శించారు. ఇటీవల డెంగ్యూ జ్వరంతో రాయికల్, రామాజిపేట గ్రామాలలో ప్రైవేటు హాస్పిటల్ యాజమాన్యం నిర్లక్ష్యంతో నే మరణించారని కుటుంబ సభ్యులు తెలిపారని అలాంటి హాస్పిటల్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని మరణించి న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని పది లక్షల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డెంగ్యూ మరణాలు రాయికల్ మండల వ్యాప్తంగా జరుగుతున్నాయని పరిశుభ్రత నీటి నిలువ వలన డెంగ్యూ దోమలు ఉత్పత్తి అయ్యి దాని వలన డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ తదితర విష జ్వరాలు వ్యాపిస్తున్నాయని ప్రభుత్వ అధికారుల వైఫల్యంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని దీనికి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు చెలిమెల మల్లేశం పట్టణ అధ్యక్షుడు చింతకుంట సాయికుమార్ ప్రధాన కార్యదర్శి బైర రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# వాలంటరీ కమిటీల ఏర్పాటుకు హెూం మంత్రి మహమూద్ ఆలీకి వినతి

**జగిత్యాల సెప్టెంబర్ 14 (ప్రజామంటలు** వయోవృద్ధులపై వేధింపుల నివారణకు, వారి ఆస్తిపాస్తుల, ప్రాణాల రక్షణకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్లలో వాలంటరీ కమిటీ లు సంబంధించిన పోలీస్ ఇన్స్పెక్టర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ సీనియర్ సీటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహా రావు ,మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి యుక్తంగా కలిసి రాష్ట్ర హెూంశాఖ మంత్రి మహమూద్ అలీ



ని కలిసి వినతిపత్రం సమర్పించినట్లు రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ లో మంత్రి ఛాంబర్లో తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లో వయో వృద్ధులపై జరుగుతున్న వేధింపులను వివరిస్తూ వారి ఆస్తిపాస్తుల, ప్రాణాలకు సంపూర్ణ రక్షణ కల్పించాలని, తల్లిదండ్రులు,వయోధికుల పోషణ,రక్షణ సంక్షేమ చట్టం 2007 లోని రూల్స్ 21 లోని 2(1) నిబంధన ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. హెూం మంత్రి వెంటనే స్పందించి వేధింపులను అణచివేస్తామని,అందుకు అన్ని పోలీసు స్టేషన్లలో వాలంటరీ కమిటీలు ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టాలని డి.జి.పి.కి .ఆదేశాలు జారీ చేయడం పట్ల తమ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహా రావు ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రతినిధులు యన్. వెంకటయ్య గౌడ్, టి. వీరేశం, పి. ప్రతాప్ రెడ్డి, రామ్ నాథ్, మధుసూదన్ రావ్, శ్రీనివాస్ రెడ్డి, పి.ఎస్. చౌదరి, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ సమైఖ్యత ర్యాలీ సంబరాల ఏర్పాట్లలో భాగంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో జరుగుతున్న పనులను పరిశీలించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, మున్సిఫల్ మేయర్ సునీల్ రావు, చల్ల హరిశంకర్, కరీంనగర్ వ్యవసాయ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు.

## నేడే ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆసరా పెన్షన్ పంపిణీ

### ఎంపిడిఓ లంకపల్లి భాస్కర్

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 14 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండల పరిధిలోగల ఆసరా పెన్షన్లకు అర్హులైన పలు గ్రామాల వాసులకు మంజూరైన నూతన ఆసరా పెన్షన్ ల కార్డులను గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అందజేయనున్నట్లు ఎంపిడిఓ లంకపల్లి భాస్కర్ తెలిపారు. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు అందజేయనున్నట్లు ఎంపిడిఓ పేర్కొన్నారు.

## నేడు విడుదల కానున్న ముత్తు


తమిళంతో పాటు తెలుగులో సమానంగా క్రేజ్ దక్కించుకున్న నటుడు శింబు. అప్పట్లో యూత్‌లో ఈయనకు విపరీతమైన ఫాలోయింగ్ ఉండేది. 'మన్మధ', 'వల్లభ' వంటి సినిమాలకు టాలీవుడ్ టైర్2 హీరోల



సినిమా రేంజ్‌లో కలెక్షన్‌లు సాధించాయి. అయితే ఆ తర్వాత ఈయన నటించిన సినిమాలు తెలుగులో తక్కువగా విడుదలయ్యేవి. ఆ విడుదలైనవి కూడా ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేకపోయేవి. ప్రస్తుతం ఈయన తెలుగులో తన మార్కెట్‌ను పెంచుకునే పనిలో ఉన్నాడు. ఈ క్రమంలోనే ఈయన నటించిన వెంధు తానింధాతు కాదు చిత్రాన్ని తెలుగులో ముత్తు పేరుతో విడుదల చేస్తున్నాడు. గౌతమ్ మీనన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంపై ఇక్కడ కూడా మంచి అంచనాలే ఏర్పడ్డాయి. తాజాగా మేకర్స్ ఈ సినిమా ట్రైలర్‌ను అనౌన్స్ చేశారు. 'ఒంటరిగా నడిచేటప్పుడు ప్రతి అడుగూ నిప్పుతో చెలగాటమే' అంటూ మేకర్స్ ట్రైలర్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుండి విశేష స్పందన వచ్చింది. ఈ చిత్రంలో శింబు మూడు విభిన్న ఏజ్ గ్రూప్‌లో ఉండనుంది. గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం సెప్టెంబర్ 15న విడుదల కానుంది. వెల్స్ ఫిలిం ఇంటర్నేషనల్ బ్యానర్‌పై ఇషారి గణెళిష్ నిర్మించాడు. శింబుకు జోడీగా సిద్ధి ఇద్నాని హీరోయిన్‌గా నటించింది.

## డివైడ్ టాక్ అయినా.. ముందుకు దూసుకు పోతూ..

బాక్సాఫీస్ వద్ద అప్పుడప్పుడు మిరాకిల్స్ చోటు చేసుకుంటాయి. రివ్యూలు సహా పబ్లిక్ టాక్ నెగిటివ్ గా వచ్చినా వసూళ్ల పరంగా రికార్డులు సృష్టించిన ఘనత సినిమాకి సొంతమే. అలా వందల కోట్ల వసూళ్లు సాధించిన భారతీయ చిత్రాలు చాలానే ఉన్నాయి. అప్పట్లో జనతా గ్యారేజ్ చిత్రానికి రివ్యూలు నెగిటివ్ గానే వచ్చాయి. కానీ బాక్సాఫీస్ వసూళ్లు చూసి అంతా ఖంగుతున్నారు. ఇటీవలే రిలీజ్ అయిన బ్రహ్మాస్త్ర మొదటి భాగం విషయంలోనూ అలాంటి మిరాకిల్ చోటు చేసుకుందని ట్రేడ్ అంచనా వేస్తుంది. ఈ సినిమా నాలుగు రోజుల్లోనే 200 కోట్ల వసూళ్లని సాధించినట్లు వికిపీడియా సమాచారం బట్టి తెలుస్తోంది. ఈ సినిమాకి రివ్యూలు సహా పబ్లిక్ టాక్ నెగిటివ్ గానే ఉంది. కానీ వసూళ్ల పరంగా మూడు రోజుల్లో 200 కోట్ల క్లబ్ లో చేరడం అంటే ఆషామాషీ కాదు. ఆ రకంగా బ్రహ్మాస్త్ర రిలీజ్ తర్వాతా వార్తల్లో నిలిచింది. ఈ సందర్భంగా కొన్ని బాలీవుడ్ మిరాకిల్స్ గురించి చూస్తే ఆసక్తికర విషయాలు తెలుస్తున్నాయి. సల్మాన్ ఖాన్..సోనమ్ కపూర్ జంటగా నటించిన




రొమాంటిక్ ఎంటర్ టైనర్ ప్రేమ్ రతన్ ధన్ పాయో కి నెగిటి టాక్ వచ్చినా బాక్సాఫీస్ వద్ద 207 కోట్ల వసూళ్లని సాధించింది. 120 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమాకి తొలి షోతోనే డిజాస్టర్ టాక్ వచ్చినా ఈ రేంజ్ లో వసూళ్లు సాధించిందంటే? కమర్షియల్ గా సినిమా సక్సెస్ అయిందనే తెలుస్తోంది. అలాగే అక్షయ్ కుమార్..అభిషేక్ బచ్చన్..రితేష్ దేశ్ ముఖ్ నటించిన %--%హౌస్ ఫుల్ -3%--% కూడా తొలి షోతోనే ఫ్లాప్ రికార్డుల్లోకి ఎక్కేసింది. కానీ 85 కోట్లతో తెరకెక్కిన సినిమా బాక్సాఫీస్ వద్ద 110 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. అజయ్ దేవగణ్..సోనమ్ కపూర్ నటించిన %--%సన్ ఆఫ్ సర్దార్%--% సైతం నెగిటివ్ రివ్యూలే మూటగట్టుకుంది. 30 కోట్ల బడ్జెట్ తో నిర్మాణం జరిగిన సినిమా 100 కోట్ల క్లబ్ లో చేరిన చిత్రంగా నిలిచింది. అలాగే వరుణ్ ధావన్...జాక్వెలిన్ పెర్నాండేజ్.. తాప్సీ నటించిన రొమాంటిక్ ఎంటర్ టైనర్ %--%జుడ్వా-2%--% కూడా విమర్శకులు ఏకేసిన చిత్రంగా నిలిచింది. కానీ 65 కోట్ల బడ్జెట్ సినిమా 140 కోట్లకు పైగా వసూళ్లు తెచ్చింది. బ్రహ్మాస్ర మొదటి భాగానికి 400 కోట్ల బడ్జెట్ తో నిర్మించారు. ఇప్పటివరకూ బాక్సాఫీస్ లెక్క అనధికారికంగా 200 కోట్లు కనిపిస్తుంది. ఇది నిజమైతే సంచలనమే.

## కార్తీక్ రాజు హీరోగా అధర్వ



సినిమాపై బజ్ క్రియేట్ చేయడం, ఆడియెన్స్‌కు ఇంట్రెస్ట్ కలిగించేలా ప్రమోషన్స్ చేయడం మామూలు విషయం కాదు. కానీ యంగ్ హీరో కార్తీక్ రాజు ప్రధాన పాత్రలో పెగ్గో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న కొత్త సినిమా 'అధర్వ' మీద ముందు నుంచీ ఇంట్రెస్ట్ కలిగించేలా ప్రమోషన్స్ చేస్తున్నారు. క్రైమ్ థ్రిల్లర్ మూవీగా డిఫరెంట్ కాన్సెప్ట్ టచ్ చేస్తూ రాబోతున్న ఈ సినిమాకు మహేష్ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా.. సుభాష్ నూతలపాటి నిర్మాణ బాధ్యతలు చేపట్టారు. నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏకకాలంలో ఈ సినిమాను ఎంతో గ్రాండ్‌గా రూపొందిస్తున్నారు. విజయ, ఝాన్సీ ఎగ్జిగూటివ్ ప్రొడ్యూసర్స్‌గా వ్యవహరిస్తున్నారు. మాస్ మహారాజా రవితేజ చేతుల మీదుగా విడుదల చేయించిన టైటిల్ లోగో, మోషన్ పోస్టర్‌కు విశేషమైన స్పందన వచ్చింది. 'నేను నమ్మిన సత్యం, వెతికే లక్ష్యం, దొరకాల్సిన సాక్ష్యం చేధించేవరకు ఈ కేసును వదిలిపెట్టను సార్..' అంటూ మోషన్ పోస్టర్‌లోని డైలాగ్ అందరిలోనూ ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేసింది. తాజాగా ఈ మూవీ నుంచి హీరోకి సంబంధించిన యాక్షన్ లుక్‌ని రిలీజ్ చేశారు మేకర్లు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో హీరో యాక్షన్‌లోకి దిగినట్టు కనిపిస్తోంది. ఇందులో హీరో కార్తీక్ రాజు పవర్‌ఫుల్ రోల్‌ను పోషించినట్టు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను బట్టి అర్థమవుతోంది. ది సీకర్ ఆఫ్ ది ట్రూత్ అనే ట్యాగ్ లైన్ తో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఇప్పటివరకు వచ్చిన క్రైమ్ థ్రిల్లర్ సినిమాలతో పోల్చితే ఈ సినిమా డిఫరెంట్ అనుభూతి కలిగిస్తుందని తాజాగా వదిలిన మోషన్ పోస్టర్ స్పష్టం చేస్తోంది. అదేవిధంగా డీజే టిల్లు, మేజర్ లాంటి సినిమాలకు మ్యూజిక్ అందించిన శ్రీచరణ్ పాకాల ఈ సినిమాకు బాణీలు అందించాడు. ఆయన మ్యూజిక్ సినిమాకు మేజర్ అసెట్ అంటున్నారు మేకర్స్. ఈ సినిమాకు చరణ్ మాధవనేని సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. చిత్రంలో సిమ్రాన్ చౌదరి, ఐరా, అరవింద్ కృష్ణ, కబీర్ సింగ్ దుహాన్, కల్పిక గణెళిష్, గగన్ విహారి, రామ్ మిట్టకంటి, కిరణ్ మచ్చ, మరిముత్తు, ఆనంద్, విజయరామరాజు తదితరులు ముఖ్యపాత్రలు పోషించారు.

## ధనుష్ నేనే వస్తున్నా




ఇటీవలే 'తిరు'తో ధనుష్ గ్రాండ్ కంబ్యాక్ ఇచ్చాడు. గత నెల 18న విడుదలైన ఈ చిత్రం తమిళంతో పాటు తెలుగులో కూడా భారీ విజయాన్ని సాధించింది. ధనుష్ కెరీర్‌లోనే బి÷-గగెస్ట్ గ్రాసర్‌గా నిలిచింది. ప్రస్తుతం ధనుష్ రెండు సినిమాలను సెట్స్‌పైన ఉంచాడు. అందులో వెంకీ అట్లూరీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'సార్' చిత్రీకరణ దశలో ఉండగా.. 'నానే వరువెన్' షూటింగ్ పూర్తి చేసుకొని విడుదలకు సిద్ధంగా ఉంది. నానే వరువన్ చిత్రానికి సెల్వా రాఘవన్ దర్శకత్వం వహించాడు. ఇప్పటికే చిత్రం నుండి విడుదలైన పోస్టర్లు, పాటలు సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఈ చిత్రం సెప్టెంబర్ 29న విడుదల కానుంది. ఈ క్రమంలో మేకర్స్ వరుస అప్‌డేట్‌లను ప్రకటిస్తూ సినిమాపై క్యూరియాసిటీని పెంచుతున్నారు. తాజాగా మేకర్స్ ఈ సినిమా తెలుగు పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ చిత్రానికి తెలుగులో నేనే వస్తున్నా అనే టైటిల్‌ను ఫిక్స్ చేస్తూ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ మూవీని తెలుగులో గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లుఅరవింద్ విడుదల చేస్తున్నాడు. చిత్రంలో ధనుష్ ద్యయల్ రోల్‌లో నటించాడు. హీరోగా, విలన్‌గా రెండు పాత్రలను ధనుష్ ఈ చిత్రంలో పోషించాడు. సెల్వరాఘవన్ నటించి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వి క్రియేషన్స్ పతాకంపై కలైపులి ఎస్ థాను నిర్మించాడు. ధనుష్‌కు జోడీగా ఎల్లిడ్ అవ్రమ్ హీరోయిన్‌గా నటించింది.




## మల్టీపెక్స్‌లలో 75కే బ్రహ్మాస్త్ర సినిమా

రణబీర్ కపూర్, అలియా భట్ జంటగా నటించిన 'బ్రహ్మస్త్ర' మూవీ మిక్స్ డ్ రివ్యూలు వచ్చినా కలెక్షన్ల వర్షం కురుస్తోంది. బాక్సాపీస్ వద్ద రూ. 150 కోట్ల మార్క్ ను దాటింది. సినిమా డే ఈవెంట్ దాని కలెక్షన్లను మరింద పెంచుతుందని భావిస్తున్నారు. ఇప్పటికీ మూవీ చూడని వారు.. మల్టీప్లెక్స్ లో తక్కువ ధరకే సినిమాను వీక్షించొచ్చు. కేవలం రూ. 75 ధర చెల్లించి.. బ్రహ్మాస్త్రను చూడొచ్చు. సెప్టెంబర్ 16న జరగాల్సి ఉంది. కానీ.. ఈ తేదీని సెప్టెంబర్ 23కి మార్చారు. జాతీయ సినిమా దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశంలోని మల్టీప్లెక్స్ లో రూ. 75 ధర చెల్లించి సినిమాను చూసే అవకాశం కల్పిస్తున్నట్లు ట్విట్టర్ లో పోస్టు చేసింది.

## టీవీ కోసం స్క్రీన్ షేర్ చేసుకోబోతున్న కత్రినా, విక్కీ

స్టార్ కపుల్ విక్కీ కౌశల్, కత్రినా కైఫ్ కలిసి మొదటిసారిగా స్క్రీన్ ను షేర్ చేసుకోబుతున్నారు. కానీ ఇక్కడే ఓ ట్విస్ట్ ఉంది. అది సినిమాలో కాదు. ఈ జంట ఓ టీవీ ప్రకటన కోసం ఒకే స్క్రీన్ పై కనిపించబోతున్నారట. దీనికి సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం



సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. మొదటిసారిగా ఇలా స్క్రీన్ ను షేర్ చేసుకోబుతున్నారంటూ వస్తున్న ప్రచారంతో ఇప్పటికే ఎంతగానో ఎదురుచూస్తున్న అభిమానులకు.. ఈ వార్తతో కాస్త సంతోషం దక్కనుంది. అయితే వీరి షూటింగ్‌కి సంబంధించిన ఫోటోలు వైరల్‌గా మారడంతో నెటిజన్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఫోటోలలో, వారిద్దరూ సౌకర్యవంతమైన దుస్తులలో సాధారణ లుక్ లో కనిపిస్తున్నారు.

## సంక్రాంతి చిత్రంలో వాల్తేరు వీరయ్య

ఫలితం ఎలా ఉన్నా చిరంజీవి మాత్రం వరుసగా సినిమాలను చేస్తూ బిజీ బిజీగా గడుపుతున్నాడు. ఈ క్రమంలో చిరు తన తదుపరి చిత్రాలపై పూర్తి దృష్టిని పెట్టాడు. ప్రస్తుతం ఈయన నాలుగు సినిమాలను సెట్స్‌పై ఉంచాడు. అందులో బాబీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'వాల్తేరు వీరయ్య' ఒకటి. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. కాగా తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. ఈ చిత్రం సంక్రాంతి రేసులో జాయిన్ అయినట్లు తెలుస్తుంది. జనవరి 13న ఈ చిత్రాన్ని విడుదల చేసేలా మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారట. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన రానున్నట్లు తెలుస్తుంది. కాగా ఇప్పటికే సంక్రాంతి బరిలో ప్రభాస్ 'ఆదిపురుష్' అధికారికంగా ప్రకటన రాగా, విజయ్ 'వారసుడు' కూడా సంక్రాంతికి రానున్నట్లు ప్రచారం జరుగుతుంది. మరీ ఈ రెండు సినిమా పోటీలను తట్టుకుని బాస్ గెలుస్తాడా? లేదా? అని చూడాలి. అసలు ఈ వార్తలో నిజమెంతుందో తెలియాలంటే మేకర్స్ నుండి అధికారికంగా ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే. ఈ చిత్రంలో మెగాస్టార్ అండర్ కవర్ కాప్‌గా కనిపించనున్నాడు. శృతిహాసన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో రవితేజ కీలకపాత్ర పోషిస్తున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



ఈ చిత్రంలో విక్టరి వెంకటేష్ గెస్ట్ రోల్ కూడా ఉండనున్నట్లు సమాచారం.

## దసరాలో డిఫరెంట్ రోల్‌లో నాని

ఫలితం ఎలా ఉన్నా ప్రేక్షకులకు కొత్త కథలను చూపించాలకునే అతికొద్ది మంది నటులలో నాని ఒకడు. సినిమా సినిమాకు వేరియషన్ చూపిస్తూ ఇండస్ట్రీలో దూసుకుపోతున్నాడు. నాని నుండి సినిమా వస్తుందంటే ప్రేక్షకులు కూడా ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తుంటారు. రొటీన్‌కు భిన్నంగా కథలను ఎంచుకుంటూ మినిమమ్ గ్యారెంటీ హీరోగా టాలీవుడ్‌లో మంచి పేరు తెచ్చుకున్నాడు. ఇటీవలే 'అంటే సుందరానికీ' చిత్రంతో మరో విజయం సాధించాడు. అయితే నాని సినిమాలకు టాక్ బాగానే వస్తున్నా కమర్షియల్ హీరోగా మాత్రం గర్తింపు తెచ్చుకోలేకపోతున్నాడు. ఈ క్రమంలోనే నాని దసరా చిత్రంతో గతంలో ఎన్నడు చేయలేని మాస్ అవుట్ అండ్ అవుట్ రా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. శ్రీకాంత్ ఓదెలా దర్శకుడిగా పరిచయమవుతూ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం నాని కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతుంది. ఈ చిత్రం కోసం నాని తన రెమ్యునరేషన్‌ను కూడా తగ్గించుకున్నట్లు టాక్. ఇదిలా ఉంటే ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రానికి భారీ స్థాయిలో థియేట్రికల్ బిజినెస్ జరిగినట్లు తెలుస్తుంది. దాదాపు రూ. 27 కోట్లకు దసరా థియేట్రికల్ హక్కులు అమ్ముడయ్యాయట. నాని కెరీర్‌లోనే ఇదే అత్యధికం. ఈ చిత్రాన్ని చదలవాడ బ్రదర్స్ సమర్పిస్తున్నారు. నాన్-థియేట్రికల్ హక్కుల రూపంలో ఈ చిత్రానికి సుమారు రూ. 45 కోట్ల వరకు వచ్చినట్లు తెలుస్తుంది. కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ప్రథమార్థంలో విడుదల చేయాలని భావిస్తున్నారట. ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. సంతోష్ నారాయణ్ స్వరాలను సమకూరుస్తున్నాడు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com